


నమో తస్స భగవతో అరహతో సమ్మాసంబుద్ధస్స

# బుద్ధ భగవానుల
# సుభాషిత రత్నములు

లేఖకులు: అనీశ్ బోధ్

అనువాదకులు: పి. వెంకటక్రిష్ణారెడ్డి, బి ఎస్ సి.

"సుభాషితములు జ్ఞానము యొక్కసారమైనవి
అది సమాధి విధ్య మరియు జ్ఞానముయొక్క సారమైనది,
ఏ మనుషుడు లోభము మరియు ప్రమాదమైనవాడో అతనిప్రజ్ఞ మరియు
శృత అభివృద్ధి కానటువంటిది."
- బుద్ధభగవానులు

బుద్ధవచన ట్రస్ట్
మహాబోధిసొసైటి
గాంధినగర, బెంగుళూరు - 560009

బుద్ధవచన ట్రస్ట్
మహాబోధిసొసైటి
గాంధినగర, బెంగుళూరు-560009
ఉచిత పంపిణి-ధర్మదాణముకోసము మాత్రము.

FOR Free distributi0n only.
ప్రకాశన:
బుద్ధవచన ట్రస్ట్
14,కాళిదాస-రోడ్
గాంధీనగరము,బెంగుళూరు---560009
దూరవాణి: 080-- 22250684
E--mail: books@mahabodi.info
Website : www.mahabodhi.info
(c) బుద్ధవచనట్రస్ట్

@ అనీశ్ భోధ్
Mobile : 8050333925
website:www.buddhadhyana.org
E--maile:aneesbodh@gmail.com

ముద్రకులు:--
శ్రీ అరవింద్ ప్రింటర్స్
సరస్వతిపురం,బెంగుళూరు---560096
దూ: 080--23498198  మొ: 9916461691

# కృతజ్ఞతలు

నాకు బోధి జ్ఞానమును దొరుకుటకు స్ఫూర్తిని చేకూర్చిన సర్వపూజ్యులకు మరియు లేఖకులకు, మనకు శ్రేష్టగ్రంథములను అందిస్తున్న మహాభోధిసొసైటీలోని అందరికీ, భారతంలో తిరిగి ధర్మచాలన చేసిన, అనగారిక ధర్మపాలకులకు, కర్ణాటకములో ధర్మపాలన చేసి, మహత్కార్యములను వృద్ధిపొందిస్తున్న పరమపూజ్య ఆచార్య బుద్ధరక్షిత థేరరికి, నేను లేఖకునిగా కావడానికి స్ఫూర్తి మరియు అవకాశము ఇస్తున్న పూజ్య ఆనంద భంతేవారికి, నాకు సదా ప్రేరకమైన బి.వి.రాజారాం మరియు నా అందరి

మిత్రులకు, చదివి ప్రోత్సహించే, చదివేవాళ్ళ అందరికీ, సుందర
ముఖపుటమును రచించిన సోదర ఇ-ల్యాజ్ కు, సుందరముగా
ముద్రించిన అరవింద్ ప్రింటర్స్ యొక్క గౌడరికి, నా కురూప
అక్షరములను అర్థము చేసుకొని టైప్ చేసిన మోహన్ గారికి
మరియు ఇతరులకు నాయొక్క హృత్పూర్వక కృతజ్ఞతలు.

అనీశ్ బోధ్

# ముందుమాట

"అనర్థమైన పదాలనుండి కూడిన వెయ్యి గాథలకన్నా, వినినపుడు శాంతినికలిగించే ఏక వాక్యము ఫలకారి గాథ ఉత్తమమైనది" -ధమ్మపద-౧౦౧ (బుద్ధులు) ఈ గాథ ఇదీ బుద్ధభగవానుల భోధన యొక్క వైశిష్ట్యమును సూచిస్తుంది. పరుల భోధనలో వ్యర్థమైన, అనర్థమైన అంశములను, కొంతమంది భోధనలలో మానవ ఉద్రేకితమై ఎన్నో యుద్ధములను చేసినది మనముచూసినాము. అయితే బుద్ధుల భోధనలలో ప్రతీకారము, యుద్ధము, ద్వేషము, లోభము, దుశ్శీలత, మూఢనమ్మకము, ఇటువంటి వాటికి స్తలమేలేదు. అటువంటి అకుశలముకు వారు ఎప్పుడూ అనుమాత్రమూ ఉద్రేకపడలేదు. వారి భోధన అకుశలము నుండి విడిపడినది మరియు మౌల్యభరితమైన, అత్యుత్కృష్టమైన శ్రేష్టజ్ఞానము, పరమశాంతత, మానవీయతయ మౌల్యములైన దయ, మైత్రి ఇటువంటి వాటినుండే భోధన నిండినది. వారి భోధనలలో మానవుడు పరిశుద్ధము కావడానికి, పరిపూర్ణము కావడానికి, విముక్తిపొందడానికి, పరమోన్నతిని చేరడానికి ఏమేమి కావలెనో వాటినన్నింటిని కలిగి ఉన్నది.

ఉన్నతి పొందడానికి ఇష్టపడే జ్ఞానికి కేవల సంకేతమే చాలు.అతడు దాని సార్ధక ప్రయోజనమును పొందుతాడు. ఇక్కడ అంతూ నాలుగైదు సాలుగల గాధలు ఉన్నాయి.ఇవి సమాధానకారి, లాభకారి జ్ఞానోధయకారి అయినవి. ఇక్కడ ఉన్న ఎన్నో గాధలు వ్యక్తుల జీవనము యొక్క దిక్కులను మార్చినవి.ఏంతో మందికి శాంతిని ప్రాప్తింపచేసినవి. ఏంతోమందికి జ్ఞానోధయమును కలిగించినవి, ఏంతోమందికి ఉన్నతిని కలిగించినవి. ఏంతోమందికి తమస్సునుండి వెలుగులోనికి పరివర్తన కలిగించినది. ఎంతమందికి బంధన విముక్తిని తీసుకువచ్చినది. ఎంతమందికి అమరత్వము యుక్క లాభమును ఇచ్చినది. ఇవి అటువంటి శ్రేష్టసుభాషిత రత్నములు అయినవి.

ఒక సారి భగవానులదగ్గరికి ఒకరు వచ్చి ఈ విధముగా ప్రశ్నించుతాడు "విశాలముగా అర్ధముచేసుకున్నవాడు మరియు ధర్మమును లోతైన హృదయమునుండి అర్ధము చేసుకున్నవారు అంటారే, భగవానులే దయ ఉంచి అటువంటి మానవన లక్షణములను తెలుపుము" అని అడిగినపుడు భగవానులు ఈ విధముగా సమాధానము చెబుతారు "భిక్షు, ఉత్తమమైనదానినే ప్రశ్నించావు, మంచిదానినే ప్రశ్నించావు. మీ ప్రశ్న సుఖకరమైనది. ఉన్నతిదాయకమైనది. భిక్షువులే, నేను ధమ్మమును నానారీతులలో వివరముగా ప్రకటించినాను. సుత్త, గెయ్య, వెయ్యాకరణ, గాథా, ఉదాన, ఇతిఉత్తక, జాతక, అబ్బుతధమ్మ మరియు వెదల్ల. ఈ రీతి ఇంత రీతులలో తెలిపినాను. ఇప్పుడు భిక్షువు ఒకరు ఈ ధర్మము యొక్క అర్ధమును అర్ధముచేసుకున్నపుడు అది కేవలము నాలుగు వాక్యముల గాధ అయి ఉండవచ్చు దానిమాదిరే నడుచుకున్నపుడు, జీవనములో దానిని పాలించినపుడు దానిమాదిరే జీవించినపుడు అతను ధమ్మమును లోతైన హృదయమునుండి తెలుసుకున్నవాడు అంటారు "

ఇంకొక్కసారి భగవానుల దగ్గర ఇంకొకరు వచ్చి ఈ రీతి ప్రశ్నించారు "భగవానులే ఏ విధముగా సత్యమును రక్షించవచ్చును?" ఇక్కడ ఎవరైనా ఒకరు నమ్మకమునుండి వచ్చి ధమ్మమును వినవచ్చును, అయితే "ఇదే సత్యము మిగిలినవి సత్యముకాదు" అని ఈ రీతి పలుకరు. ఇదే సత్యమును రక్షించే దారి అయినది. అయితే సత్య సాక్షాత్కార దారికాలేదు."

"అది ఏవిధముగా?"

"ఇక్కడ శ్రధ్ధనుండి ఒకరు వచ్చినపుడు అతడు వింటాడు,విననతరువాత, జ్ఞాపకము ఉంచుకుంటాడు. జ్ఞాపకము ఉన్నప్పుడు దానిని పరీక్షించుతాడు.

పరీక్షించినపుడు వాటిని అర్థము చేసుకుంటాడు. అప్పుడు అతనిలో కోరిక కలుగుతుంది, కోరికకలిగినపుడు ప్రయత్నశీలుడు అవుతాడు. ప్రయత్నశీలి అయినపుడు, అతడు తులనాత్మకవాగి పరిశీలనచేస్తాడు. ఆవిధముగా తులనాత్మకముగా పరిశీలన చేసే టపుడు స్వాధ్యాయము ప్రారంభిస్తాడు. ఈ రీతి పరిశ్రమ చేసినపుడు అత్యున్నతమైన సత్యసాక్షాత్కారము అవుతుంది. ఈ శరీరము ఉన్నప్పుడే అతను లోతైన ప్రజ్ఞాశీలతనుండి అర్థము చేసుకుంటాడు. ఈ రీతిలో అతడు సత్యసాక్షాత్కారముచేస్తాడు"

చదివేవాళ్ళకు ప్రయోజనము కావలనని నూరువిధమలైన శీర్షిక ఇచ్చి దానికి అనుగునమైన గాథలను వెతికి క్రమముగా చేర్చినాము. ఎవరెవరికి ఎప్పుడెప్పుడు ఏమికావలెనో అటువంటి అన్నిరత్నములు ఉన్నవి. వానిని అర్థముచేసుకొని పాలనకు వచ్చినప్పుడే వాటి నిజ ఫలమును పొందవచ్చు. చదివేవాళ్ళ సలహా మరియు సూచనలకు స్వాగతము ఉన్నది.

ఇట్లు మీ

అనీశ్ బోధ్

# అనువాదకుల ముందుమాట

ఆధునిక మానవజీవనమునకు ఆధ్యాత్మికజ్ఞానము ఎంతయినా అవసరముఉన్నది అటువంటి ఆధ్యాత్మికజ్ఞానమును మనకు ప్రసాదిస్తున్న మహాబోధిసొసైటీ బెంగుళూరు వారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నాము. ఈ మహాబోధిసొసైటీని నాకుపరిచయముచేసిన అనీశ్ బోధ్ గారికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. అనీశ్ బోధ్ గారి అనేక కన్నడాకృతులలో ఒకటి అయినదే ఈ "సుభాషితరత్నములు" అను ఒక చిన్న పుస్తకము పుస్తకము చిన్నదే అయినా దీనిలోని ప్రతిఒక్క వాక్యము రత్నముతో సమానము అయినటువంటిది అందుకే ఈ

పుస్తకమునకు సుభాశితరత్నములు అను పేరుపెట్టడము జరిగినది. అనీశ్ బోధ్ గారి సహకారముతో తెలుగువారికి భగవానుని అనంతమైన జ్ఞానములో ఒకనీటిబొట్టుమైన జ్ఞానమును అందించడానికి చేసిన ప్రయత్నమే ఈ సుభాసిత రత్నములు. ఈ పుస్తకము చదివేవాళ్ళు అందులోని జ్ఞానమును ఏ కొంచమైన తనజీవనములో అలవడించుకున్నట్లయితే మా ఈ చిన్ని ప్రయత్నము ఫలించినట్లు భావించుతూ, అరకొరజ్ఞానముతో కన్నడానుండి తెలుగులోనికి మొదటినారిగా అనువాదముచేయడము జరిగినది తప్పులుఉన్నట్టుఅయితే మన్నించమని ప్రార్ధిస్తూ, ఎందరో మహానుభావులు అందరికీ వందనములు.

ఇట్లు మీ

వెంకట కృష్ణా రెడ్డి

మేనేజర్ మరియు యోగాటీచర్ అరివినశ్రీమందిర, ఆనేకల్

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1) | బుద్ధ | 26) | సంతృప్తి |
| 2) | ధమ్మ | 27) | దానము |
| 3 ) | సంఘము | 28) | త్యాగము |
| 4) | దుఃఖసత్యము | 29) | ప్రయత్నశీలత(వీర్య) |
| 5) | దుఃఖము కారణసత్యము | 30) | సత్య |
| 6) | దుఃఖనిరోధసత్యము | 31) | దృఢనిర్ధార |
| 7) | ఆర్య అష్టాంగమార్గము | 32) | జ్ఞాన |
| 8) | యోగ్యమైనదృష్టికోనము | 33) | శక్తి |
| 9) | యోగ్యమైనసంకల్పము | 34) | అజ్ఞానము |
| 10) | యోగ్యమైన సంభాషణ | 35) | విముక్తి |

11) యోగ్యమైన కర్మ
12) యోగ్యమైన జీవనోపాయము
13) యోగ్యమైన వ్యాయామము
14) యోగ్యమైన జాగ్రత్త
15) యోగ్యమైన సమాధి
16) మనసు
17) శాంతి
18) ఆనందము
19) సుఖము
20) శీలము
21) ప్రజ్ఞా
22) కరుణ
23) మైత్రియఆశీర్వాదము
24) సమానమైన చిత్తము
25) క్షాంతి(సహనము)
36) స్వశ్రద్ధ
37) ఐశ్వర్యము
38) మిత్రత్వము
39) తల్లి-దండ్రులు
40) పిల్లలు
41) భర్త
42) భార్య
43) ఆరోగ్యము
44) వైరాగ్యము
45) చింత
46) బంధనములు
47) విమర్శ
48) పశ్చాత్తాపము
49) సాధన
50) అడ్డంకులు
51) త్రాగడము
52) జూజు
53) సోమరితనము
54) మూర్ఖుడు
55) ప్రియమైనది
56) కోపము
57) భయము
58) ధైర్యము
59) పాపము
60) జ్ఞాని
61) స్త్రీ
76) భిక్షువు
77) నీచము
78) మరణము
79) వాద-వివాదము
80) బ్రహ్మచర్యము
81) వర్తనము
82) సమధర్మిత్వము
83) జనప్రియత
84) మిశ్రణ
85) సంశయము
86) స్వ-అవలంభనము

62) సేవ

63) పుణ్యము

64) పుణ్యగ్రంథములు

65) కర్మ

66) అవనతి

67) మంగళకరము

68) సత్పురుషులసంగము

69) గురువు

70) యశస్సు

71) కలంకములు

72) మిథ్యాదృష్టి

73) ప్రజ్ఞావంతుడు

74) అలక్ష్యము

75) ఇంద్రియసుఖములు

87) ధ్యాన (ఝాణ)

88) చిత్తము

89) కర్మఫలము

90) గృహస్థ ధర్మము

91) చెడ్డమిత్రుడు

92) అసత్పురుషుడు

93) స్వ-నియంత్రణ

94) ఏకాంతజీవనము

95) దేవుడు

96) అవలంబనమునుండి ఉదయము

97) అశుభము

98) అనిత్యము

99) అనాత్మ

100) నిబ్బాణము

# 1. బుద్ధ

1) ఏవరి జయమును వేరే ఏవరినింకా అపజయము కాకుండా ఉంటుందో,గెలిచిపోయిన లోకము యొక్క ఏ కల్మశములు మళ్ళీ అంటు కోకుండా ఉంటాయో అటువంటివారు బుద్ధులు. అనంతము అయినటువంటి సామర్థ్యము ఉన్నటువంటివారు.దారియేలేకుండా ఉన్నపుడు వారి దారిని ఏవిధముగా దేనినింకా కనుగొనడము సాధ్యము? 1

2) ఎవరు నా యొక్క భోధనలను చూస్తారో(అర్థము చేసుకుంటారో) వారు నన్ను(బుద్ధని)చూస్తారు(అర్థము చేసుకుంటారు.) 2

3) ఎవరు రోగికి సేవ చేస్తారో వారు నాకు(బుద్ధునికి)సేవ చేస్తారు;3

4) ఒక అద్భుతజీవి,ఒక అసామాన్యమైన మానవుడు ఈ జగత్తులో ఉదయిస్తారు, వారు జగత్తు యొక్క సర్వహితమునకు,అందరి యొక్క సుకమునకు,జగత్తు పైన అనుకంపముచేత ఉదయిస్తారు.మంచి పనికోసము, దేవమనుష్యుల మంచి సుకముకోసము పుట్టినటువంటి ఆ అద్వితీయ జీవుడే బుద్ధుడు;4

5) సర్వలోకములలో వారిని మీరినటివంటి వారు ఏవరూ లేరు. ఎవరినింకా వారిని జయించడము సాధ్యములేదు. సర్వలోకములను తెలుసుకొని, సర్వలోకములనుండి విముక్తి పొందినటువంటివారు. వారు ముక్తి పొందినటువంటి వారిలో అగ్రగణ్యులు, దాటిపోయిన వాళ్లలోనే శ్రేష్టులు, జ్ఞానము తెలుసుకున్నటువంటివారిలో అనుపములు. 5

6) '' బుద్ధుల ఉదయము దుర్లభము........''
బుద్ధులు (పుట్టడము)సుకకరము, మంగళకరము........"
(అటువంటి) పురుషశ్రేష్టులను చూడటము దుర్లభము 6

# 2. ధర్మము

1) సర్వపాపములను చేయకుండా ఉండడము. కుషలము (మంచి తనమును) సంపాదించడము,వాళ్ళమనసును పరిసుద్ధి చేసుకోవడము ఇదే బుద్ధుని యొక్క శాసనము అయినది" 7

2) "చెడ్డ మాటలను మాట్లాడకుండా ఉండడము,నొప్పికలిగించకుండా ఉండడము, బిక్షువుల నియమానుసారముగా సంయమముగా ఉండడము. ఆహారములో మితముగా ఉండడము, ఒంటిగా జీవించడము,మనసును ఎప్పుడూ ధ్యానములొ ఉన్నతముగా ఉంచడము. ఇదే బుద్ధుని శాసనము అయినది." 8

3) "కారనము నుండి అయిన అన్నివిషయములను (ధర్మమును)వాని యొక్క స్పష్టకారనములను మహాసమనురు తెలిపినారు మరియు తదాగతులు వానియొక్కనిరోదమును మరియు వానియొక్కపూర్ణమును సహా తెలిపినారు" 9

4) ధర్మదానము అన్ని దానము లకంటే శ్రేష్టము, ధర్మరసము అన్ని రసములకంటే శ్రేష్టము, ధర్మానందము మిగిలిన ఆనందములకంటే శ్రేష్టము, ఎవరు వాంచను నాశనము చేసినటువంటివారొ వారు అన్ని దుఃఖములనుండి ముక్తి పొందినారు. 10

5) ఈ ధర్మము వచ్చి సాదించేవారికే కాని వచ్చి నమ్మేవారికికాదు. ఇది రాగ ద్వేష మరియు మోహములతో పడిఉండేవారికి తెలియడములేదు"11

# 3 సంఘము

1) బంగారు నాణ్యముల వర్ష ముకురిసినను ఇంద్రియ సుకముల తృప్తి తీరదు.కామసంభంధసుఖములు అల్పమైనస్వాదము (సుకము) మరియు అపారమైన దుఖఃము నుండి కూడినవి. దీనినితెలుసుకొని పండితులు దివ్యమైన సుకములలో కూడా ఆనందము పడలేదు. సమ్మాసంబుద్ధుల శ్రావకరు ఎల్లప్పుడూ కోరికలను తక్కువచేయడములోనె నిమగ్నమయిఉంటారు". 12

2) "బుద్ధభగవానుల శిష్యులు,ఎవరు పగలు,రాత్రి ధ్యానములోనే ఆనందముగా ఉంటారో అటువంటివారు ఎల్లప్పుడూ జాగ్రతలో ఉంటారు" 13

3) "ఎవరు పరమజ్ఞాని బుద్ధుని నుండి ప్ర కాశించిన ఆర్యసత్యములను మననము చేస్తారో వారు తీరా ఎచ్చరిక తప్పినన్నూ ఎనిమిదవజన్మ ఎత్తడము లేదు ఇది సంఘము యొక్క ఉత్తమ రత్నము అయినది" 14

4) "నక్షత్రములలో ముఖ్యమైనది చంద్రుడు. ప్రకాశించడములో ప్రదానము సూర్యుడు అయి ఉన్నాడు. ఇష్టమైన ముఖ్య అబిలాశ పుణ్యమైనది. అదే విధముగా పూజ ఆథిధ్యమునకు ముఖ్యము సంఘము అయినది" 15

5) ఎవరు పూజకు అర్హమైనవారను,బుద్ధరను లేక శ్రావకరను పూజిస్తారో ప్రపంచము యొక్క అడ్డంకులను దాటి శోక సంకటముల నుండి తప్పించుకొని, ముక్తి అయినటువంటి, శాంతస్వరూపులను భయము లేకుండా ఉండేవారిని ఎవరు 'పూజిస్తారో వారు సంపాదించిన పుణ్యమును దేనినింకా కొలవడము సాధ్యము కాదు. 16

# 4. దుఃఖసత్యము

1) "జన్మ, రోగ, జరా, మృత్యు, శోక, నిరాశ, ప్రియుల వియోగము, అప్రియుల సమాగమము, ఆశల అసంపూర్ణ, అస్థిత్వమైన ఈ అన్ని లక్షణములు దుఃఖమును సూచిస్తాయి." 17

2) పసువులను పసువులకాపరి కర్ర తీసుకొని అదలించునట్లు ముసలతనము, మరణము జీవులను తరిమివేస్తాయి". 18

3) "ఇక్కడ మనుషుల జీవనము అనిమిత్తము మరియు అజ్ఞాతమైనటువంటిది. కఠిణ మరియు అల్పమైనది మరియు అది కూడా దుఃఖముతొ కూడి ఉన్నది" 19

4) "ఎవరికి నూరు ప్రియమైన విషయములు ఉంటాయో,అతనికి నూరు రకాల దుఃఖములు ఉంటాయి.ఎవరికి రెండు ప్రియమైన విషయములు ఉంటాయో వారికి రెండు రకాల దుఃఖాలు ఉంటాయి." 20

# 5. దుఃఖము కారణసత్యము

1) "దుఃఖానికి కారనమేమంటె స్వార్ధమైన కోరిక, అది సుకమైన కోరిక అయిఉండవచ్చు, ప్రతీకారముతో కూడిన కోరిక అయిఉండవచ్చు లేదా కేవలము ధీర్ఘాయువుతొ ఉండాలని కోరిక అయిఉండవచ్చు". 21

2) కోరికయే దుఃఖానికి కారనము అయినది, ఎందుకంటే కోరిక ఎప్పుడూ పూర్ణముగా తృప్తి పొందదు". 22

3) కోరికలనుంచే దుఃఖము పుడుతుంది, కోరికలనుంచే భయము పుడుతుంది, ఎవరు పూర్ణముగా కోరికలనుంచి ముక్తి పొందినటువంటివారొ వారికి దుఃఖములేదు భయము ఎక్కడిది"? 23

4) "కేవలము విషయములనుంచె మానవుడు తనను గుర్తించుకుంటాడు. అది అతని మనసును చెడుపుతుంది. నేను, నాది అనేదానినుండి దుఃఖము వస్తుంది". 24

5) "ప్రియమైనదానికి అంటుకోవద్దు, అప్రియమైనదానికి అంటుకోవద్దు, ప్రియమైనదానిని (వారిని) చూడకుండా ఉండడము మరియు అప్రియమైనదానిని (వారిని) చూడడము రెండూ దుఃఖకరము". 25

6) "ఏది పరులను అనుసరిస్తుందొ అది అంతా దుఃఖకరము,స్వ-ప్రభువు కావడమే సుఖకరము". 26

# 6. దుఃఖనిరోధసత్యము

1) ఏ ముళ్ళు నింకా కుచ్చుకున్నా వ్యక్తి అన్ని దిక్కులకు పరుగెత్తుతానొ,అదేముళ్ళను తీసినతరువాత అతడు పరుగుపెట్టేదిలేదు,మునిగేదీలేదు". 27

2) ఎవరికి ఏవిధమైన ప్రియమైనకోరికలులేవో వారికి ఏవిధమైన దుఃఖము లేదు,ఎవరిలొ ఉద్రేకము మరియు విషాదము ఉండదొ వారిని నేను(బుద్ధులు) శోకరహితుడు అంటాను. 28

3) "ప్రియమైనకోరిక లేకుండాఉండేవాడు దుఃఖరహితము అవుతాడు". 29

4) "అన్నింటిని పూర్ణముగా తెలుసుకున్నవారు, దేనిలో కూడా రమించేది లేదు, అన్నింటిని తెలుసుకున్నవారు అన్ని దుఃఖములనుండి ముక్తి పొందుతారు". 30

5) శరీరము చూరు చూరు అయి, గ్రహించడము నశించిపోయి, వేదనలు అన్నీ చల్లగా అయ్యి, సంకారము ఉపశమనము పొంది విజ్ఞానము తన ఇంటిని తాకుతుంది". 31

# 7. ఆర్యఅష్టాంగమార్గము

1) "ఎవరు దుఃఖమును అర్థము చేసుకుంటారో వారు దుఃఖముయొక్క ఉత్పత్తిని అర్థము చేసుకుంటారు. అదేవిదముగా దానియొక్క నిరోధమును అర్థము చేసుకుంటారు మరియు నిరోధముయొక్క మార్గమును అర్థము చేసుకుంటారు" 32

2) "అన్నివిషయములు (సంఖార) అనిత్యములని ఒక వ్యక్తి ప్రజ్ఞనింకా అర్థము చేసుకున్నాక అతను వైరాగ్యము పొందుతాడు. ఇదే పరిశుద్ధ మార్గము. 33

3) "నీకు నీవే పరిశ్రమపడవలెను. తధాగతులు కేవలము మార్గమును మాత్రమును చూపిస్తారు. మార్గములలో అష్టాంగ మార్గమే శ్రేష్టము ఎవరు ఈమార్గములో పోతారో వారు బుద్ధుల భోధనప్రకారము నడచి దుఃఖమునుండి ముక్తి పడతారు (పొందుతారు)". 34

4) "ఎవరు శ్రమపడవలసిన సమయములో శ్రమపడలేదో యువకుడుగాఉండి, భలముగాఉండి, సోమరిగా ఉంటాడొ ఎవరు తన లక్షమును వదలపెడతాడొ అటువంటి చింతనను వదలడొ అటువంటి సోమరి జ్ఞానమార్గమును తెలుసుకోలేడు". 35

5) ఇంద్రియ భోగములను, దేహదండమును మీరినటువంటి మధ్యమ మార్గము సమ్మాసంబుద్ధులనుంచి ప్రకాశించబడినది. అది దృష్టిని, జ్ఞానమును, అభిజ్ఞను, శాంతిని, సంభోధిని మరియు నిబ్బాణమును ఇస్తుంది. 36

# 8. యోగ్యవాదమైనదృష్టికోనము

1) ఒక సిద్ధాంతమునకు అంటుకొని, పరుల యొక్క దృష్టికోనమును తక్కువగా చూడటమును జ్ఞానులు అడ్డముఅన్నారు". 37

2) "ఈ ప్రపంచము నిరంతర ప్రవాహము మాదిరిగా మరియు అనిత్యమైనటువంటిది. ఏది అంతయు ఉత్పత్తి అవుతుందో అది అంతయూనసిస్తుంది.పరివర్తన మరియు అనిత్యమైనటువంటిదే జీవనము యొక్క స్వరూపము అయినది.ఏది అంతా అనిత్యమో అది అంతా దుఃఖమైనటువంటిది. ఒకరు సుఖముగా ఉన్నను ఆసుఖము అదేవిధముగా నిలచి ఉండదు". 38

3) "ఎవరు సరియైన దృష్టిని పొందినారో వాళ్ళలో "ఇవన్నియూ నిత్యము అనేభావన ఉండదు మరియు "ఇదంతయూసుఖము" మరియు "ఇదేఆత్మ" అనేభావనరానేరాదు అదివాళ్ళలో అసాధ్యము" 39

4) "ఒక వేళ మనుషుల దృష్టి, పవిత్రముగాఉంటే, వారు శుద్ధమైనవారు, ప్రజ్ఞావంతులు, కుశలులు మరియు మతివంతులు అయిఉండేవారు. వారిలో ఎవరూ ప్రజ్ఞావిహీనముగా (కాలేదు) ఉండటములేదు. వారిదృష్టి పరిపూర్ణము అయితా అయి ఉండవచ్చు". 40

5) సమదృష్టి అంటేనాలుగు ఆర్యసత్యముల జ్ఞానమే అయినది". 41

6) "ఇటువంటి శుబ్రమైన, పరిశుద్ధమైన ఈ భోధనకు నీవు అంటుకొని ఉంటే, నీవు తెప్పభోధనను. అర్థము చేసుకో, ఏ విధముగా అంటే భోధన దాటుకొని పోవడానికి పట్టుకొని ఉండేదానికి కాదు". 42

# 9. యోగ్యమైన సంకల్పము

1) అన్నిరకాల భోగాశలనుండి దూరముకావాలనే సంకల్పము, అన్నిరకాల ద్వేషములనుండి దూరముకావాలనే సంకల్పము, అన్నిరకాల హింసలనుండి దూరముకావాలనే సంకల్పము, వీటినే సరియైన సంకల్పములు అంటారు. 43

2) "నేను పద్మాసన స్థితిలోనే కల్మశములనుండి మనసు ముక్తిపొందినంతవరకు ఆసనములో నుంచి పైకి లేవనేలేవను" అని సంకల్పముచేసే వాడు శోభాయమానము అవుతాడు". 44

3) "నేను దానము చీసే వానిగాకానీ మరియు సహాయము చేసే వానిగాకానీ, నేను శీలవంతునిగాకానీ, శుద్ధునిగాకానీ, మరియు ప్రామాణికముగాకానీ, నేను స్వార్ధములేకుండా ఉండని, దానికి బదులుగా నిస్వార్ధముగా మరియు త్యాగిగా కానీ(ఉండని)" 45

4) "నేను జ్ఞానికానీ మరియు నా యొక్క జ్ఞానఫలమును పరులకు పంచేటట్లుకానీ, నేను ప్రయత్నశాలికానీ, శక్తిశాలికానీ, నిరంతరముగా పరిశ్రమించేవాడుగాకానీ. నేను సహనముతొ ఉండేవాడుగాకానీ, నేను పరరతప్పులను సహించి క్షమించేవానిగాకానీ, నేను పలికినపలుకును ఎప్పడూ నెరవేర్చువాడుగా కానీ". 46

5) "నేను దృడముగాకాని మరియు స్థిర నిర్ధారముగా ఉండేవాడినికాని, నేను దయావంతనుకాని, కరునతోఉండని మరియు మిత్రత్వముతొ కూడిఉండని, నేను వినయముతో ఉండనీ నేను వినయముతో ఉండనీ శాంతముతొ ఉండని, అభయశాలియూ, శోకరహితునిగా కాని". 47

6) నేను పరిపూర్ణమునకు సేవచేసే వాడుగాకానీ మరియు సేవకు పరిపూర్ణము కానీ. 48

# 10. యోగ్యమైన సంభాషణము

1) "అపద్ధము చెప్పడము అన్నిపాపాలకు మూలము. ఇది మానవుని దుర్గతికి పడవేస్తుంది. అతని నోరు నుండి దుర్వాసనను తెప్పిస్తుంది మరియు వాడు పరులకు అప్రియుడు అవుతాడు, పరులనుండి తక్కువవానిగా కనపడుతాడు". 49

2) "మాట యొక్క నాలుగు పాపాలు అంటే అపద్ధము, కఠిణముగా మాట్లాడటము,చాడి మరియు వ్యర్ధమైన మాటలు". 50

3) సుందరమైన పూవు సుగంధము లేకుండా ఉంటే ఎవిధముగానొ అదేవిధముగా పలికినట్లే నడుచుకొనేవారి మాటలు నిశ్ఫలమైనటువంటివి". 51

4) "పరులులేనపుడు వారిగురించి చెడును మాట్లాడటమువద్దు. ఒకరు పరులను తీక్షణముగా ఎగతాళిచేయడమును తన మాటలలొ (ముక్తికావించని) రాకుండాఉండని". 52

5) ఒకరి మాటలు మితముగా ఉండని, విచారపూరితముగా ఉండని, జ్ఞానముతోను మరియు చెవులకు ఆనందము కలిగించేటట్లు మాట్లాడని". 53

6) ఏవిషయము యధార్థమైనది, సత్యమైనది, మంచితనానికి సంభంధము ఉన్నటువంటిది మరియు ఇతరులకు ప్రియమేకాని మరియు అప్రియమేకాని, ఆ మాటలను వివరించేందుకు సమయము తెలిసి ఉండాలి" 54

# 11. యోగ్యమైనటువంటికర్మ

1) "దేహము యొక్క మూడుపాపాలు అంటే 1) చంపడము, 2) దొంగతనము చేయడము మరియు 3) వ్యభిచారము చేయడము". 55

2) ఏవిధముగా నేను ఉన్నానో అధేవిదముగా జీవులుకూడా ఏవిధముగా జీవులుఉన్నాయో అధేవిధముగా నేనుఉన్నాను, ఈ విధముగా అందరూ తనతో సమానము అని తెలుసుకొని ఎవరినికొట్టవద్దు మరియు పరులనుండి చంపించకుండా ఉండు". 56

3) "పొడువుగా వుండేదికాని లేక పొట్టిగా ఉండేదికాని, అనువునంతే ఉండని, మంచిదికానీ లేక చెడ్డదికాని ఎవరు తనకు ఇవ్వకుండా ఉండేవానిని స్వీకరించకుండా ఉంటారో వారిని నేను బ్రాహ్మణ( శ్రేష్ట) అంటాను". 57

4) "ఎచ్చరిక లేకుండా ఇతర స్త్రీని కలసేవాడు నాలుగు దౌర్భాగ్యములను అనుభవిస్తాడు. పాపాలనుపెంచుకోవడము, నిందెలకు, నిద్రాభంగమునకు మరియు నరకము." 58

5) (దుశ్శీలననుఅయి) దుర్మార్గమైన శీలమున కలిగిఉండి సంయమహీనము కలిగి 100 సంవత్సరాలు బ్రతకడముకంటే ఒకేఒక్కరోజు శీలవంతునిగా,ధ్యానిగా బ్రతకడము మేలు. 59

# 12. యోగ్యవాదమైన జీవనోపాయము

1) "ఇతరులకు కొంచముకూడా హాని చేయకుండా ఎవరు జీవిస్తున్నారో వారు ధన్యులు". 60

2) "యోగ్యమైన వృత్తిలో జీవించడమే సరియైన జీవనము.ఇతరులకు చెడుకలిగించే ఏవృత్తిని ఎంచుకోవద్దు. ఉదా:- ప్రాణులను అమ్మే వ్యాపారము, శస్త్రాలను అమ్మే వ్యాపారము, మాంసమును అమ్మే వ్యాపారము, విషవస్తువులను అమ్మే వ్యాపారము, వేశ్యావృత్తి వ్యాపారము ఇలాంటివి". 61

3) మంచి సత్యమైన చరిత్రకలిగిన జీవనమునునడుపు. దుష్టమైన చరిత్ర కలిగిన జీవనమును చేయవద్దు. మంచి ధర్మమును అనుసరించేవారు ఈ లోకములో మరియు పరలోకములో సుఖముగా బ్రతుకుతారు". 62

4) హీనమైన ధర్మమును తీసుకోవద్దు, ఎచ్చరికలేకుండా బ్రతుకవద్దు. మిథ్యాదృష్టిని అనుసరించవద్దు, లోకముయొక్క బ్రతుకుకోసము బ్రతుకవద్దు". 63

# 13. యోగ్యవాదవ్యాయామము

1) "మనసు యొక్క మూడు పాపాలు అంటే లోభము,ద్వేషము మరియు మోహము. అకుశల(పాప)ఆలోచన ఉత్పన్నము కాకుండా ఉండేటట్లు రక్షించు. అకుశల(పాప) ఆలోచనలను త్యజించు. కుశల యోచనలను అబివృద్ధిపరచుకొ మరియు కుశలయోచనములను రక్షించు(పరిపూర్ణము చెందించు)" 64

2) నడిచేటప్పుడు, నిలచిఉన్నప్పుడు, కూర్చునిఉన్నప్పుడు, పడుకొనిఉన్నప్పుడు, దేహమును వంచినపుడు మరియు నిటారు చేసుకున్నపుడు అన్ని అవస్థలలోను భిక్షువు సంయమముతో ఉండని". 65

3) "అతను పాప ఆలోచన పుట్టినపుడు దానిని సహించేది లేదు. దానిని దూరము చేస్తాడు. పుట్టేటప్పుడే అలాగే అదిమివేస్తాడు, గెలుస్తాడు, అంతముచేసి వాటిని లేకుండా చేస్తాడు". 66

4) చెడ్డ ఆలోచనలను త్యజించి కుశల భావనలను వృద్ధిచేసే తెలివివంతుడు అనికేతనను అయి సబలమైన ప్రజ్ఞను పెంచుకోని". 67

5) "కంఠము వరకు నిండిన నూనెపాత్రను ఒక బొట్టుకూడ పడిపోకుండా ఏవిదముగా తీసుకొనిపోతారో అదేవిదముగా నిర్వాణమును కోరుకొనేవారు మనస్సు యొక్క రక్షణ చేయవలెను". 68

# 14. యోగ్యమైన జాగ్రత

1) మూర్ఖులు వారియొక్క అల్పమైనజ్ఞానమునుండి అజాగ్రత్తగా ఉంటారు. అయితే జ్ఞానులు ఎచ్చరికస్థితిని అమూల్యమైన ఐశ్వర్యము మాదిరిగా కాపాడుతారు. 69

2) "ఎచ్చరికతో ఉండడము అమరత్వముయొక్క దారిఅయినది, అలక్ష్యము మృత్యువుయొక్క మార్గము అయినది. ఎచ్చరికతో ఉన్నవాడు ఎప్పుడూ చనిపోడు, ఎచ్చరికతప్పినవాడు చచ్చిన వానిమాదిరి ఉంటాడు". 70

3) జాగ్రత్తనింకా భవసాగరమును దాటుతాడు ". 71

4) "లేచి, కూర్చో, పడుకోవడమువలన నీకేమిలాభము? ముళ్ళతో క్రుచ్చుకొనిఉన్న నీకు నిద్ర ఎమిటికి?". 72

5) "పైకిలేచికూర్చొని, దృఢముతో కూడిన నిర్వానముకోసము పరిశ్రమించు". 73

6) బిక్షువులే, ఎచ్చరికను నేను సర్వవిధములా సహాయకారి అని ఘోషిస్తాను జాగ్రత్తగా ఉండేవాడు వేగముగాపోయే గుర్రముమాదిరిగా. ఎరుకనుండే శ్రేష్ఠత్వము లబ్యము ఎరుకనుండే ఉండడము ఎల్లప్పుడూ శ్లాగనీయము. ఎరుకనింకా ఉండేవానికి ఓటమిలేదు. జాగ్రత్తగా ఉండేవాడు నిర్వాణముకు దగ్గర". 74

# 15. యోగ్యమైన సమాధి

1) "ఎరుకలేకుండా ఉండేదానిలో ఆనందించవద్దు, సుఖ, భోగములలో స్నేహమువద్దు, పరిశ్రమతో చేసే ధ్యాని అపారమైన ఆనందమును అనుభవిస్తాడు". 75

2) సమాధినుండి జ్ఞానము ఉదయిస్తుంది. ఏకాగ్రతలేకుండా ఉండడమువలన జ్ఞానము నశిస్తుంది". 76

3) "ఎవరు ప్రజ్ఞాయొక్క కొరత ఉండేవారో వారికి సమాధిలేదు, అదేవిధముగా సమాధియొక్క కొరత ఉన్నవారికి ప్రజ్ఞదొరికేదికాదు. ఎవరిలో ఈ సమాధి మరియు ప్రజ్ఞలు రెండూ కూడి ఉంటయో అతను విముక్తికి దగ్గరగా ఉన్నాడు". 77

4) 'సమాధిస్థితునికా, ధ్యానములో ఆనమైపో, ప్రతిరోజ ధర్మమునకు అనుసారముగా నడచుకో, సంసారముయొక్క దుష్టపరినామములను మననముచేసుకొని ఖడ్గమృగము మాదిరి ఏకాంతముగా సంచరించు". 78

5) "రాగముతో కూడిన సౌందర్యనిమిత్తములను త్యజించు, ఏకాగ్రము మరియు సమాదిస్థితనుకా, అశుభమైన భావనలో మనసును నిలుపు. అనిమిత్తమును (గ్రహికెకుఅతీతమైన) వృద్ధిపరచుకో, చిత్తవృత్తులను తెంచివేసెయ్యి. అప్పుడు అభిమానము యొక్క అంత్యముచేసి విహరించుతావు". 79

6) "ఒకేఆసనములో చాలాకాలము ఉండేటట్లు అభ్యాసముచేయి మరియు భిక్షువుల యొక్క సహవాసముచేయి, ఏకాంతవాసియు 'ముని' అని పిలువబడతాడు. చిత్తముయొక్క ఏకాంతములో విహరించేవాడు పది దిక్కులలో ప్రకాశిస్తాడు". 80

7) "వెనుకటి ఆలోచనలలో చలించవద్దు, భవిష్యత్తుయొక్క కలలలో ఉండవద్దు వర్తమాన క్షణములో ఏకాగ్రతముగా ఉండు". 81

# 16. మనసు

1) "మనసునుగ్రహించేదికష్టము, అత్యంతసూక్ష్మము ఎక్కడ అంటే అక్కడ జారుతుంది. అయితే జ్ఞాని దాని యొక్క రక్షణ చేస్తాడు. రక్షింపబడే మనస్సు సుఖమునిస్తుంది. 82

2) "మనము మనవెనుకటి ఆలోచనల ఫలితాంశము అయి ఉన్నాము. మనముందర ఫలితాంశము మన ఈ ఆలోచనలమాదిరి అవుతుంది". 83

3) ఫలగినమనసు మహాఫలితమును మహాలాభమును ఇస్తుంది. అదేవిధముగా శిక్షణలేని మనసు దుర్గతిని, దుఃఖమును, నష్టమును చేస్తుంది. నియంత్రములో ఉన్న మనస్సునుండి, రక్షణలో ఉన్న మనస్సునుండి, జాగ్రత్తలో ఉన్న మనస్సునుండి మహాలాభము లభిస్తుంది, పరమసుఖము దొరుకుతుంది". పరమానందము ఇస్తుంది", 84

4) "మనసునుంచే లోకము మార్గదర్శకము అయినది. మనస్సు నుంచే జగత్తు చిత్రించబడినది. మరియు సర్వమానవులు మనస్సు యొక్క సర్వశక్తిని పొంది ఉన్నారు". 85

5) మనస్సే అన్ని మానసిక స్థితులకుమూలము, మనస్సే వాటియొక్క నాయక, మనస్సునుంచే వాటియొక్క నిర్మాణము. ఒకరు ప్రసన్నమైన మనస్సునుండి మాట్లాడితే లేక పనిచేస్తే ఎప్పుడూ విడువదే వెనుకవచ్చే నీడమాదిరిగా సుఖము వానిని వెంబడిస్తుంది" 86

# 17. శాంతి

1) భూతకాలములో జరిగిన ఆలోచనలన్నింటిని విడిచిపెట్టు. భవిష్యత్తు గురించి చింతవద్దు. వర్తమానముయొక్క స్థితిగతులకు అంటుకోవద్దు. అప్పుడు మాత్రము నువ్వు శాంతిని ప్రాప్తించుకుంటావు". 87

2) శాంతి ఉండేది ఆంతర్యములో దానిని బాహ్యములో వెతుకవద్దు". 88

3) మీకు దొరికేదాంట్లో అతిగా నిరీక్షించవద్దు మరియు ఇతరుల గురించి మత్సరమువద్దు, ఎవరు ఇతరుల ఉన్నతినిగురించి అసూయ చెందుతారో వారు మనస్సులో శాంతిని పొందలేరు". 89

4) "నీఆహారము మితముగా ఉండని, నీఆవశ్యకతలు తక్కువగా ఉండనీ, నీవు సరలజీవిగాఉండు, అదేవిధముగా వినయముగా జీవించుతూ కోరికలు లేనివాడిగా ఉండు, అపుడు నీవు శాంతిని పొందుతావు". 90

5) "ముని ఎల్లప్పుడు అనాసక్తముగా ఉంటారు. ఆమహావ్యక్తియు ఎవరిని ప్రియమైనవారిగా భావించేదిలేదు. అప్రియముగా కూడా భావించేదిలేదు, ఏ విధముగా పద్మదలముపైన నీరు నిలవకుండా ఉండునో, అదేవిధముగా విలపించేవారు మరియు లోభిస్వభావము ఉన్నవారు అతనిని ప్రభావితము చేయలేరు". 91

6) అతనికి లోకములో నాది అనునటువంటిది ఏమీలేదు. ఏకొరత ఉన్నా పశ్చాత్తాపము పడడు మరియు రాగము వశానికి పడిఫోయేదిలేదు. అటువంటి వాడే శాంతమైనవాడు అని పిలువబడుతాడు". 92

# 18. ఆనందము

1) "అనేక విధాలుగా అభ్యాసముచేసిన ధర్మపాలనమే ఆనందదాయకము". 93

2) ద్వేషము ఉండే వారి మధ్యలో మనము ధ్వేషము లేకుండా ఉండడము నిజానికి ఆనందకరము". 94

3) "భవ్యతకానీ లేక శ్రేష్ట ఆనందము కానీ ఇవన్నీ పరిపూర్ణ జ్ఞానము మరియు పరిఫూర్ణ కరుణయొక్క వ్యక్తమే అయినది". 95

4) "ఆనందము ఐదు విధాలనుండి ఉంటుంది. రోమాంచకర ఆనందము, క్షణిక ఆనందము, ప్రవహించేఆనందము, వేగముయొక్క ఆనందము మరియు ఉద్వేగము యొక్క ఆనందము". 96

# 19. సుఖము

1) "ఎవరు తన సుఖముకోసము, సుఖముకోరువ ఇతర జీవులకు దండశస్త్రమునుండి హింసించేవాడో అతడు ముందే సుకమును పొందడు". 97

2) ముసలితనమువరకు శీలము సుఖము, శ్రద్ధతో కూడిన ప్రయత్నశీలత సుఖము, జ్ఞానప్రాప్తియు సుఖము మరియు పాపము చేయకుండా ఉండే సుఖము. 98

3) సుఖము మన కోరికలను అర్థము చేసుకొనే దానిలో ఉన్నది. మరియు సరిఅయిన కోరికలను ఎంచుకోవడములో ఉన్నది. 99

4) సుఖము యొక్క రహస్యము ప్రంపంచము యొక్క భంధనములనుండి మనస్సును విడిపించేదానిలో ఉన్నది". 100

5) "సుఖము 5 విధాలుగా ఉంటుంది. కారణీయ సుఖము, మూలసుఖము, ఏకాంత సుఖము, అకలుషిత సుఖము, మరియు సమాధి సుఖము". 101

6) వేలాను వేల దీపాలను ఒకదీపమునుండి వెలిగించవచ్చు, దానివలన దీపము చిన్నది ఏమీకాదు. అదేవిధముగా సుఖమును పంచితె అది తక్కువేకాదు". 102

# 20. శీలము

1) "కోపమును స్నేహమునుండి జయించుము,చెడును మంచితనముతో జయించుము, లోభులను దానగుణము నుండి జయించుము మరియు అపద్ధమును సత్యము నుండి జయించుము." 103

2) అతను తనమార్గములలో మంచి హృదయము కలవాడు కానీ మరియు శీలములో అత్యంత శుద్ధముగా కాని, తరువాత వచ్చే ఆనందమునుండి ఆతను దుఃఖమును అంతము చేస్తాడు". 104

3) "సహనము, క్షమ మరియు ప్రజ్ఞా ఇవి మానవుడు అభివృద్ధి చేసే దానిలో శ్రేష్ట శీలములు అయినవి". 105

4) శీలములో పరిపూర్ణత సాధించేవాడు ఎప్పుడు క్రిందికిపడడు. శ్రేష్టమైన ప్రజ్ఞనుపొంది పుట్టుకలనాశనమును తెలుసు కుంటాడు. ఆ ముని అంతిమ దేహదారియు మారను గెలిచి ఆతను ముసలితనమును జయిస్తాడు". 106

# 21. ప్రజ్ఞా

1) "శ్రేష్ఠ (అలౌకిక) విషయములయొక్క జ్ఞానమునకు ప్రజ్ఞా అంటారు. మానవుని లౌకిక వ్యవహారముల విధ్యను జ్ఞానము అంటారు". 107

2) "మూడు రకాల శిక్షణలు ఉన్నాయి అవి 1) శ్రేష్ఠశీలము, 2) శ్రేష్ఠసమాధి మరియు 3) శ్రేష్ఠప్రజ్ఞా". 108

3) "ఎవరిమనస్సు అస్థిరమో, ఎవరు జ్ఞానమును తెలుసుకోలేరో, ఎవరి శ్రద్ధ కదలాడుతుందో అటువంటి వాని ప్రజ్ఞ పూర్ణముకానేరదు". 109

4) ప్రజ్ఞాజీవియొక్క జీవనమే శ్రేష్ఠము". 110

5) నిర్వాణ ప్రాప్తికోసము అరహంతుల ధర్మములో శ్రద్ధనుండి ప్రమాదములేని మరియు చతురవ్యక్తి శ్రద్ధాపూర్వకముగా ధర్మమును విని ప్రజ్ఞను సంపాదిస్తారు". 111

6) "ప్రజ్ఞా మూడు విధములు: 1) విని మరియు చదివి తెలుసుకున్న జ్ఞానము 2) చింతననుండి సంపాదించిన జ్ఞానము 3) సాక్షాత్కారము". 112

# 22. కరుణ

1) "సర్వ జీవరాసులు హింసకు (శిక్షకు) కంపిస్తాయి. అన్నిజీవరాసులు మరణమునకు బయపడతాయి. అందరికి జీవము (ప్రాణము) ప్రియముగా ఉంటుంది. అందువలన తనమాదిరే ఇతరులు అని భావించి ఒకరు చంపకుండా (హత్యచేయకుండా) ఉండని. మరియు హత్య చేయించకుండా ఉండని". 113

2) "ఎవరూ ఎవరికి మోసము చేయకుండా ఉండని, ఇతరులను అంటరానివారిగా చూడకుండా ఉండని. కోపమునుండీకాని, ద్వేషమునుండీకానీ, పరులకు చెడును కోరకుండా ఉండని". 114

3) "ఏవిధముగా తల్లి తన ఒకే బిడ్డను తన జీవనమునే లెక్క చేయకుండా రక్షించునొ అదే విధముగా విశాలమైన హృదయ కరుణను అన్ని జీవరాసులమీద ప్రసరించని". 115

4) "క్షమనుంచి, సహనమునుంచి, అహింసనుంచి, మైత్రనుంచి మరియు కరుణ నుంచి ఒకరు తనను రక్షించుకుంటూ పరులను రక్షించుతారు". 116

5) అగ్నికాని, నీరుకాని, గాలికాని, పుణ్యకార్యముల ఆశీశ్శులను నాశనము చేయలేదు మరియు ఆశీర్వాదము ఈ విశ్వమును (జగత్తును) జ్ఞానోదయము చేయడానికి సహాయము చేస్తుంది". 117

# 23. మైత్రి

1) "సర్వజీవరాసులు సుఖముగా ఉండని మరియు క్షేమముగా ఉండని. వాటియొక్క మనస్సు మంచి శాంతితో కూడి ఉండని" అని ఒకరి మనస్సు విశాలమైన, మైత్రితో ఈవిశ్వమును ప్రసరించి ఆవరించని. పైన, క్రింద, చుట్టూరా ద్వేషము లేకుండా (అప్రియమనో భావము లేకుండా) ఆశీర్వదించని". 118

2) ఏ ఏ జీవరాసులు కనపడుతాయో మరియు ఏ ఏజీవరాసులు అదృష్యముగా ఉంటాయొ. ఏ ఏ జీవులు దగ్గరగా విహరించుతాయో మరియు ఏజీవులు దూరముగా నివశిస్తాయో ఏ జీవులు జన్మించినాయో లేక ముందు జన్మించుతాయో ఆఎల్లా జీవులు సదాసుఖముగా ఉండని". 119

3) ఒకరు నిల్చుకొని ఉండని, నడచుచూ ఉండని, కూర్చొని ఉండని, లేక పరుండుకొని ఉండని ఎంతవరకు ఒకరు ఎచ్చరస్థితిలొ ఉంటారొ, అప్పడంతా అతడు మైత్రిభరిత చిత్తముతొ నిండి ఉన్నవాడుగా ఉండనీ". 120

4) "అన్ని జీవులు, అన్నిప్రాణులు, మానవులుఅందరు, ద్వేషము లేకుండా ఉండనీ, రోగము లేకుండా ఉండనీ, దుఃఖము లేకుండా ఉండనీ మరియు వారు వారినివారు రక్షించుకొని సుఖముగా ఉండనీ". 121

5) ద్వేషము ద్వేషమునుండి ఎప్పడూ నాశనముకాదు. అద్వేష (మైత్రి) నుండి మాత్రము శాంతము అవుతుంది. ఇదే సనాతనధర్మ నియమము అయినది". 122

6) "ప్రతి జీవిగురించి ఏవిధమైన పక్షపాతము లేకుండామైత్రిని ప్రసరించని. ఎంతవరకు నిస్వార్థమైన ప్రీతి స్థాపితము కాలేదొ మానవ శాంతిని చూడలేడు". 123

# 24. సమానమైన చిత్తము

1) "ఎవరి మనస్సు లోకముయొక్క సుఖదుఃఖములలో కంపించడములేదో, శోకరహితమో, కల్మశరహితమో మరియు క్షేమ (శాంత) ముగా ఉన్నదో అదే మంగళములలో ఉత్తమమైనది". 124

2) "ఏవిధముగా పెద్దబండ వీచే గాలికి నిశ్చలముగా ఉన్నదో, అదేవిధముగా జ్ఞానులు స్తుతి నిందెలకు విచలితముకారు. 125

3) "సుఖము మరియు దుఃఖములను త్యాగముచేయి, మొదలు మంచిమనసు, చెడ్డమనసు దూరముచేయి, విశుద్ధమైన సమమైన చిత్తమును శ్రేష్టమైన సమాధిని ప్రాప్తము చేసుకొని ఖడ్గమృగము మాదిరి ఒంటరిగా సంచారము చెయ్యి". 126

4) "ఎవరు శరీరము త్యాగము చేయుటకు ముందు కోరికలేనివాడు మరియు భూత భవిష్యతును ఆశ్రయించి లేడో, ఎవరు వర్తమానములోను ఆశ్రితముకాడో వానికి ఎక్కడా ఆసక్తి లేదు. 127

5) "ఎవరు భవిష్యముయొక్క విషయములో ఆసక్తి లేకుండా ఉంటాడో మరియు భూతకాలము గురించి పశ్చాత్తాపము పడకుండా ఉంటాడో, ఎవరు స్పర్శములలో వివేకదర్శియో ఆతను దృష్టియొక్క జాలములో పడుటలేదు. 128

6) ఎవరు సమభావ చిత్తనో,సదాజాగరూకుడో,లోకములో ఎవరికీ భారముకానీ,శ్రేష్టములోను దుఃఖించుటలేదో అతనిలో రాగము ఉండదు". 129

# 25. క్షాంతి (సహనము)

1) "పరులు నీగురించి విరుద్ధముగా మాట్లాడితే వారిగురించి ద్వేషముతో యోచనచేస్తే నీయొక్క మానసిక అభివృద్ధికి అడ్డము అవుతుంది. అంతేకాకుండా నీవు వారిమాటఎంత సత్యమో, ఎంత అసత్యమో అని నిర్ధారించే సామర్థ్యము పోగొట్టుకుంటావు." 130

2) "ఇది సనాతనముగా చెప్పిన విషయము, ఈ కాలము విషయమే కాదు జనులు మౌనముగా ఉండేవారిని నిందిస్తారు, ఎక్కువగా మాట్లాడే వారిని నిందిస్తారు, అలాగే మితముగా మాట్లాడే వారిని నిందిస్తారు. జగత్తులో నిందించకుండా ఉండేవారు ఎవరూ లేదు". 131

3) ఎవరు ద్వేషములేకుండా చెడ్డమాటలను, దెబ్బలను మరియు శిక్షను సహించుకుంటారో, ఎవరి నిజమైన శక్తియు సహనమే అయినదో వానిని నేను బ్రాహ్మణ అంటాను. 132

4) "సంగ్రామములో ఏనుగు విల్లునుంచివచ్చిన బాణాలను సహించే విధముగా నేను చెడ్డమాటలను సహించుతాను, దుశ్శీలమైనవారు అనేకమంది ఉన్నారు". 133

5) సహనమే తపస్సులన్నింటిలో ఉత్తమమైనది". 134

# 26. సంతృప్తి

1) "సంతృప్తి నే పరమ ఐశ్వర్యము" 135

2) "నీవు అనవసరమైన యశస్సు యొక్క లాభమును పడవద్దు". 136

3) "బంగారు నాణ్యముల వర్షము పడిననూ భోగాభిలాషి తృప్తి పొందలేడు. ఈ ఇంద్రియముల రుచి అల్పము, క్షణికము. అయితే దుఃఖము అపారము". 137

4) "ఎవరు లావు పొట్టలేకుండా ఉంటాడో,తక్కువ భోజనము చేస్తాడో,తక్కువకోరికలు కలిగి ఉంటాడో మరియు లోభరహితముగా ఉంటాడో అటువంటి కోరికలు లేని (సంతుష్టమైన) వ్యక్తి శాంతముగా ఉంటాడు". 138

5) "తనకు కానీ లేక పరులకు కానీ లేక ఐశ్వర్యముకుకానీ, సామ్రాజ్యముకు కానీ లేక పిల్లలకు కానీ తప్పును (పాపమును) చేయకూడదు. అటువంటివాడు మాత్రము శీలవంతుడు, జ్ఞాని మరియు ధార్మికుడు. 139

# 27. దానము

1) "ధర్మదానము సర్వ ధానముల కంటే శ్రేష్టమైనది". 139

2) "మూడు రకాల దానములు ఉన్నాయి: లౌకిక వస్తువుల దానము, అభయ దానము మరియు ధర్మదానము". 140

3) కలుపు పంటకు ముప్పు, రాగము మానవ కులమునకు ముప్పు. అందువలన రాగరహితులకు ఇచ్చినది మహత్వలమును ఇస్తుంది" 141

4) "దానము ఇచ్చేటపుడు ఫలాపేక్ష ఉంచుకొని దానముచేస్తారు. అయితే ఎవరు పలాపేక్ష రహితముగా దానముచేస్తారో వారిపుణ్యమును చెడిపివేయలేరు. 142

5) దానము వలన మిత్రులందరిని చేర్చి ఉంచవచ్చును". 143

6) దానమును చేయి మరియు దానము ఇచ్చేసమయములో సర్వుల గురించి మనసును ప్రసన్నముగా ఉంచు, దాని దానముపైన అవలంభితమై ఉంటాడు ". 144

7) "దానమును తీసుకున్నవాడు దానిని మరువవద్దు దానమును ఇచ్చి వాడు దానిని స్మరించవద్దు". 145

# 28. త్యాగము

1) "సుఖములలో ఇంద్రియముల సుఖము మరియు త్యాగము సుఖము అని రెండురకాలుగా ఉన్నాయి. దీనిలో త్యాగముయొక్క సుఖము ఇంద్రియ సుఖములకంటే గొప్పది. 146

2) "లోకముయొక్క కామభోగముల దుష్పరిణామములను మరియు త్యాగము యొక్క కల్యాణమును (మహత్వమును) చూసి నేను తపస్సుచేయను బయలుదేరినాను. దీనిలోనే నామనస్సు ఆనమైనది". 147

3) అతనికి పుత్రులు, పశువులు, భూములు, మరియు ధనముయొక్క ఆసక్తిలేకుండా ఉన్నది మరియు అతనికి తన మరియు పరులు అనే భేదభావములేదు. 148

4) కామభోగముల ఆపేక్ష(పడకుండా)లేని ఆ వ్యక్తిని ఉపశాంత అని పిలుస్తాను. అతనికి ఏవిధమైన సంసారిక భందనమూలేదు. ఆతను తృష్ణ(కోరిక)ను దాటి పోయినాడు. 149

5) రాగము మరియు పిసినారితనమునుండి రహితమైన ఆముని తనను శ్రేష్ట, సమానము మరియు నిమ్నజనాలకు పోల్చుకొనేదిలేదు. అతను పునర్జన్మములో పడేదిలేదు. ఏందుకంటే అతను జన్మనుండి మీరిపోయినాడు. 150

# 29. ప్రయత్నశీలము (వీర్య)

1) "ఎవరు పరిశ్రమించేవాడో, జాగ్రతనో, శీలవంతనో, వివేచియో, సంయమియో, యోగ్యజీవనమును నడిపే వాడో అటువంటి శ్రమశాలియొక్క యశస్సు అభివృద్ధి పొందుతుంది". 151

2) "భిక్షువులారా, అకుశలముల నాశనమునకు మరియు కుశలస్థితుల ఉదయమునకు సహాయమైన ఏకైకాంశము అంటే ప్రయత్నశీలము అయినది". 152

3) నిబ్బాణమును కోరుకొనేవ్యక్తి నిద్ర, జడత్వము మరియు ఆలస్యమును జయించాలి. అజాగ్రత్తగా లేకుండా ఉండని, అభిమానములో పడకుండా ఉండని. 153

4) నూరు సంవత్సరముల సోమరితనము యొక్క మరియు జడమైన జీవితముకంటే ఒక దినము యొక్క అపార పరిశ్రమమైన ఉపయుక్త దినము ఉత్తమమైనది. 154

5) "కేవలము నాలుగు వాక్యముల కథయే ఉండనీ సాధకుడు దానిమీదిరే జీవించితె(ధర్మమంతే)లోతైన విద్య తెలిసినవాడు మరియు ధర్మమును యథాతథముగా అర్థము చేసుకున్నవాడు అంటాము". 155

# 30. సత్యము


1) "మీరు సత్యమును ఏదైనా ధర్మములో వెతికినపుడు దొరికితే దానిని స్వీకరించండి". 156

2) సత్యమే రసములలో స్వాదిష్టమైనది". 157

3) "సత్యమునుండి యశస్సును ప్రాప్తి చేసుకుంటాడు". 158

4) "సత్యమే అమృతవాణి అయినది. ఇది సనాతన నియమమైనది. దీనిని సత్య, అర్థ మరియు ధర్మమునుండి ప్రతిష్ఠితమైన సంతులు తెలిపినారు". 159

5) "సత్యములన్నింటిలో చతురార్య సత్యములే శ్రేష్ఠమైనవి". 160

6) మూడింటిని అదిమి ఉంచలేము: సూర్య, చంద్ర మరియు సత్యము. 161

7) "సత్యమైన మాట ఇచ్చినపుడు దానిని పూరించేతీరాలి. నీవు చేయలేని మాటను (పనిని) ఏప్పుడూ ఇవ్వవద్దు". 162

# 31. దృడనిర్ధారము

1) ఎవరు దృడతనుండి పరిశ్రమచేస్తారో వారు మిత్రులను, సౌభాగ్యమును, ఖ్యాతిని మరియు సుఖమును పొందుతారు". 163

2) ఏ విధముగా సముద్రము మధ్యలో అలలురావో, స్థిరముస్థాపితము అయిఉంటుందో అదేవిధముగా స్థిరము, చంచలరహితమైన భిక్షువు తృష్ణను చేయకుండా ఉండనీ". 164

3) ఎవరు భూమిమాదిరి విరోధములేనివారో, ఎవరు ఇంద్రకీలముమాదిరి దృడనో, ఎవరు బురదలేని లోతైన, తేటైన పరిశుద్ధనో అటువంటి వానికి ముందిన సంసారములేదు". 165

4) "ఎవరు సంపూర్ణముగా స్వర్గము, మానవ మరియు బ్రహ్మలోకమును గెలచి, సర్వలోకముల బంధనములనుండి ముక్తిచెందినవాడో, అటువంటి స్థిరమైనవాడు క్షేత్రజితను అయినాడు". 166

# 32. జ్ఞానము

1) "జ్ఞానము నుండి పురుషుడు పరిశుద్ధము అవుతాడు". 167

2) నాలుగు విధములుగా ప్రశ్నకు ఉత్తరము ఈయవచ్చును. నేరమైన ఉత్తరము, ప్రతిప్రశ్నను వేసి ఉత్తరము, విశ్లేషణాత్మకమైన ఉత్తరము మరియు వ్యర్థ ప్రశ్నలను ప్రక్కకువేసే ది". 168

3) అన్ని విషయములను ఈ విధముగా ఆలోచించండి. ఏవిధముగా అంటే యక్షణీగారడు బ్రమలను సృష్టించు మాదిరి, సత్యము అది చూచినట్లే కండితముగాకాదు". 169

4) జ్ఞానమువంటి ఐశ్వర్యములేదు మరియు అజ్ఞానము వంటి పేదరికములేదు". 170

5) జ్ఞానికి మూడు లక్షణాలు ఉంటాయి. ఏవి అవి? అతడు యోగ్యమైన యోచనములతొ కూడి ఉంటాడు. యోగ్యమైన మాటలను మాట్లాడతాడు మరియు యోగ్యమైన పనులను చేస్తూ ఉంటాడు."171

# 33. శక్తి

1) "ఇప్పటినుంచే ఒకరు తన మనసు యొక్క అభివృద్ధికోసము శక్తికి మించి శ్రమించవలెను.ఎందుకంటే మరణము ఎప్పుడు వస్తుందో తెలియదు. 172

2) "ఎవరు కఠిణముగా పరిశ్రమించేవాడో మరియు అపాయ సన్నివేషములలో భయము లేకుండా ఉంటాడొ వానికి యశస్సు దొరుకుతుంది". 173

3) "వ్యక్తియు పరాక్రమమునుండి దుఃఖము యొక్క ముక్తాయమును చేస్తాడు". 174

4) "పదాలు నాశనము చేయు మరియు గుణపడిసువ శక్తిని పొందినవి.ఎప్పుడు పదాలు సత్య మరియు దయ నుంచి వస్తాయో అపుడు అవి విశ్వమునే బదలాయించవచ్చు". 175

5) ఏ భిక్షువు ఉత్సాహిత పరిశ్రమచేత కూడి ఉంటాడో అకుశలములను త్యజించను సదాశ్రమపడుతాడో, కుశలములను ప్రాప్తి చేసుకుంటాడొ, దానిని ఎచ్చరిక నుండి కాపాడుతాడో ఈవిధముగా అతను శక్తిని సంపాదిస్తాడు". 176

6) ఐదు బలములు ఉన్నయి అవి ఏవి అంటే: శ్రద్ధాబలము, వీర్యభలము, స్మృతిభలము, సమాధిభలము, మరియు ప్రజ్ఞాభలము." 177

# 34. అజ్ఞానము

1) "దుఃఖము స్వరూపమును అర్థము చేసుకోకుండా ఉండడము, దుఃఖము ఉదయ (పుట్టడము) తెలుసుకోలేక ఉండడము, దుఃఖనిరోధము మరియు దుఃఖము నిరోధమార్గమును తెలియక ఉండడము, దీనినే అజ్ఞానము అంటారు." 178

2) "ఈ నాలుగు ఆర్యసత్యములను మీరు మరియు నేను అర్థము చేసుకోకుండా ఉండడము వల్లే మనమందరమూ ఈ సంసారములో అనంతకాలమునుండి తిరుగవలసి వచ్చినది". 179

3) "ఏవరు రావడము మరియు పోవడము మార్గమును తెలియలేదో, మరియు రెండు అంతములను తెలియలేక వ్యర్థముతో ఏడ్చుచూ ఉన్నాడు". 180

4) వారు చిత్త మరియు ప్రజ్ఞయ విముక్తి నింకా సదారహితమై ఉన్నారు. వారు దుఃఖమును అంత్యముచేయను అయోగ్యమై ఉన్నారు. వారేజన్మజరాదల్ల పడేవారు అయిఉన్నారు". 181

5) అన్ని కశ్మలములకంటే అవిద్య పరమ కశ్మలమైనది. ఈ ఒక్క కశ్మలమును నాశనముచేసి నిర్మలముగా ఉండండి భిక్షువులే." 182

# 35. విముక్తి

1) "ఎవరు ఏకాంతము యొక్క మధురతను మరియు ప్రశాంతము యొక్క గంభీరతను రుచిచూస్తాడో అతను భయమునుండి మరియు పాపమునుండి ముక్తుడు అవుతాడు". 183

2) పాతది అంతా క్షీణము అయినది (పాతవృత్తులు) క్రొత్తది ఎప్పుడూ ఉదయించదు "ఈ రీతి మాదిరి వారి చిత్తము జన్మనుంచి విముక్తి పొందుతుంది". 184

3) "సమస్యలు ఏక్కడ ఉదయించుతాయో అక్కడనే పరిహరించవలెను. తరువాత అక్కడ నుండి ముందుకు పోవలెను". 185

4) "ఈ శ్రేష్ట జీవనము లాభము, గౌరవము, కీర్తికోసముకాదు, శీలసంపన్నము మంచి అనుకూలము కోసముకాదు. సమాధి లాభముకోసముకాదు. జ్ఞానదర్శనము హితానుకోసముకాదు. భిక్షువులే అచలమైన చిత్తవిముక్తియే దీనిగురి. ఇదే చెట్టుయొక్క సారమైన దిండు, సాధనయొక్క శిఖరము". 186

5) "ఏ స్థితికీ సర్దుకొని పోవడము అనేది సరి అనిపించేదికాదు". అని జ్ఞానము తెలుసుకొని అన్నిస్థితులలోను అనిత్యమును గ్రహించుకొని. దుఃఖమును గమనించుకొని అనాత్మను గ్రహించుకొని, నిరోధించు ఏందుకంటే తెలుసుకుంటా దేనికీ అంటుకుండేది ఉండదు. దేనికీ అంటుకోకుండా తనకు తానే నిర్వాణమును ఒంటిగా సాధించుతాడు". 187

# 36. స్వ-శ్రద్ధ

1) "తననుండే పాపము అవుతుంది, తననుండే కలుషితము అవుతాడు తననుండే పాపము వర్జితముఅవుతుంది, తననుండే పరిశుద్ధము అవుతాడు. పరిశుద్ధత మరియు పాపాలు తననే అవలంబించినాయి, ఎవరూ పరులను శుద్ధిచేయలేరు". 188

2) "మానవుడు తన అదృష్టానికి తానే కారణము". 189

3) శ్రద్ధ జ్ఞానము నుండి ఉదయించుతుంది మరియు శీలమునకు తల్లికూడా" 190

4) "తనకుతానేరక్షకుడు, తనకుతానేరాజు (శరణు) అందువలన వ్యాపారస్తుడు తన గుర్రమును అధీనములో ఉంచుకొనునట్లు తనను రక్షించుకోని". 191

5) "ఈ లోకములో శ్రద్ధా అనెడి ధనమే శ్రేష్టము". 192

6) మానవ శ్రద్ధనుండి సంసారముయొక్క ప్రవాహమును దాటుతాడు". 193

# 37. ఐశ్వర్యము

1) ఆరోగ్యము పరమలాభము. సంతృప్తియే శ్రేష్ఠ ఐశ్వర్యము. విశ్వాస యోగ్యమైనవాడు శ్రేష్ఠబంధువు. నిర్వాణమే పరమసుఖము". 194

2) "గృహస్తుడు తన ఐశ్వర్యమును నాల్గు భాగాలుగా పంచుకుంటాడు; 1) నిత్యము ఉపయోగించేదానికి 2) దానానికి 3) పెట్టుబడికి 4) ఆపదసమయమునకు. 195

3) "ఒకరు ప్రజ్ఞాపూర్వకముగా ఆలోచించి ఖర్చు చేయవలెను. అతని లాభ అంశమును అతిఖర్చు చేయకూడదు, అతి తక్కువగా కూడా ఖర్చు ఉండకూడదు.ఎందుకంటే ఎక్కువఖర్చు చేస్తే భికారి అవుతాడు.అతి తక్కువ చేస్తే లోభిఅవుతాడు". 196

4) ఐశ్వర్యము మూర్ఖుని మాత్రము నాశనముచేస్తుంది, అయితే శ్రేష్ఠత్వము అన్వేషన చేసే వానికికాదు. ఐశ్వర్యలోభి తనను మాత్రమేకాక, పరులనూ నాశనముచేస్తాడు". 197

5) "నాకు పిల్లలు ఉన్నారు, నాదగ్గర ఐశ్వర్యము ఉన్నది అని మూర్ఖుడు కష్టములో చిక్కుకుంటాడు. అయితె వాస్తవముగా ఆతనికి అతడేలేదు. ఇంక ఏక్కడిపిల్లలు, ఏక్కడి ఐశ్వర్యము? 198

6) "ఉచితకార్యములు చేసే వాడు, ధైర్యవంతుడు మరియు పరిశ్రమము చేసే వాడు ధనమును సంపాదిస్తాడు". 199

7) శ్రేష్ఠమైన ధనములు ఏడు అవి: 1) శ్రద్ధ 2) శీలము 3) పాపము చేయుటకు సిగ్గుపడేవాడు 4) పాపభీతి 5) విధ్య 6) త్యాగము మరియు 7) ప్రజ్ఞ". 200

# 38. మిత్రత్వము

1) "హృత్పూర్వక మిత్రత్వము పరమ మధురముగా ఉంటుంది". 201

2) "ఒక్కరికి యోగ్యమిత్రుడు (తనకంటేశ్రేష్ట (లేక) సమాన) దొరకకుంటే ఒంటరిగా ఉండేది ఉత్తమము. అయితే మూర్ఖుల సంఘము వద్దనేవద్దు". 202

3) "ఈ నాలుగు రకాలవారిని నీవు నీ మిత్రులు అని తెలుసుకో 1) సహాయముచేసే వాడిని 2) సుఖదుఃఖములలో సమభాగముగా ఉండేవాడు 3) బుద్ధివాదముచెప్పే వాడు 4) అనుకంపముతో కూడినవాడు". 203

4) "ఏవిధముగా పొగడ్త మిత్రులనుండి దురుపయోగమై హానిఅవుతుందో అదేవిధముగా శత్రువుయొక్క నింద కొన్నిసార్లు సరిగాఉంటుంది".204

5) ప్రేమ వెనుక జన్మముల సంభంధమునుండి ఉదయిస్తుంది మరియు వర్తమానము యొక్క అనుకంపముతో చేతనము చెందుతుంది.ఏ విధముగా అంటే కమలము నీరు మరియు బురదనుండి వికసించినట్లే". 205

6) "స్నేహము యొక్క కారణముతో దుఃఖము ఉదయిస్తుంది, అందువలన స్నేహము యొక్క దుష్పరిణామములను తెలుసుకొని స్నేహరహితము అయి ఖడ్గమృగము మాదిరి ఏకాంతముగా సంచరించు". 206

# 39. తల్లిదండ్రులు

1) "తల్లిదండ్రులసేవ, పత్నిపుత్రుల పెంపకము మరియు శాంతియుతమైన యోగ్యవృత్తి ఇవి అత్యంతమైన మంగళకరము. 207

2) "ఈ లోకములో తల్లిదండ్రులను సేవించేది సుఖము, సమనర సేవచేసేది సుఖము మరియు పుణ్యవంతుల సేవచేసేది సుఖము". 208

3) మాతాపితరులకు సేవచేయువ వివేకవంతుడు ఇక్కడే ప్రశంసనుపొందుతాడు, తరువాత మంచి మార్గములో ఆనందించుతాడు". 209

4) తల్లిదండ్రులకు అన్నిరకాల పూర్ణసేవ చేసియూ, వారికి ఈ విశ్వము ఆధిపత్యము ఇచ్చిననూ వారి ఋణమును తీర్చడము సాధ్యముకాదు". 210

5) తల్లిదండ్రులకు అన్ని రకాల సహాయము చేసేది, చేయవలసిన కర్తవ్యములను చేయడము, కుటుంబముయొక్క మంచి సంప్రదాయపాలన, ఘనతను కాపాడడము, వారిఆస్థిని బాగా చూసుకోవడము, వారి మరణము తరువాత వారిపేరుతో దానము చేసేది పిల్లల కర్తవ్యమైనది". 211

# 40. పిల్లలు

1) "పిల్లలను పాపమునుంచి తప్పించడము". 212

2) పుణ్యమును చేయను ప్రోత్సాహించడము". 213

3) యోగ్యవిద్యాభ్యాసము మరియు వృత్తులలో చేర్పించడము". 214

4) యోగ్యమైనవారితో వివాహముజరిపించడము, మరియు (కాలము) సమయము వచ్చినపుడు వారికి ఆస్తి నివ్వడము-ఇవి తల్లిదండ్రుల కర్తవ్యమైనది". 215

5) వివేకవంతులు పిల్లలను అపాయమునుండి భయమునుండి మరియు చెడు నుండి రక్షించుతారు". 216

# 41. పతి

1) పురుషుడు తన పత్నితొ ఈ ఐదురీతులలొ నడుచుకొనవలెను.

1) అతను పత్నితో కరుణభరిత మరియు గౌరవయుతమైన మాటలను మాట్లాడవలెను. 217

2) పత్నితొ కటువాక్యములు మరియు నిందనతొ వర్తించవద్దు. 218

3) పత్నితో నిష్టావంతరుగా ఉండవలెను (అంటే పరస్త్రీలతొ సంభంధము ఉండకూడదు) 219

4) అతను తన ఐశ్వర్యమును అంతా ఆమె చేతికి ఇవ్వవలెను. 220

5) అతను ఆమెకు తన సామర్ధ్యమునకు తగినట్లు వస్త్రాలను మరియు ఆభరణాలను ఇవ్వవలెను". 221

# 42. పత్ని

1) పత్ని తన పతితో ఈ ఐదు రీతులలో నడుచుకొనవలెను:

   1) ఇంటిని లేక సంపత్తును వ్యవస్థితముగా చూచుకొనిపోవడము.

   2) పతియొక్క బంధువులకు సహాయముచేయడము

   3) పతియొక్క సంపత్తును రక్షించేది

   4) నిష్ఠావంత అయి ఉండవలెను

   5) పరిశ్రమముచేసే వ్యక్తిగా ఉండవలెను, సమయమునకు సరిగా ఆహారము చేసి వడ్డించవలెను". 221

2) ఎవరు సదా పీడిస్తూ ఉంటారో, కోపముతో ఉంటారో, భర్తను అలక్షించేవారో అటువంటివారు కష్టము కలిగించే పత్ని అయిఉంటారు". 222

3) ఎవరు భర్తాఆదాయములో తస్కరిస్తారో, అసత్యము చెప్పేవారో, మోసముచేసే వారో ఆమెను చోరభార్య అంటారు". 223

4) ఎవరు విధేయరో, కార్యదక్షరో, మరుమాటాడకుండా అన్నిపనులు చేస్తారో, సహనామూర్తియో ఆమెను భార్య అంటారు". 224

# 43. ఆరోగ్యము

1) ఆరోగ్యము పరమలాభము. 225

2) "రెండు ప్రకారములయిన రోగములు ఉన్నాయి, అవి అంటే; శారీరక రోగము మరియు మానసిక రోగము, శారీరక రోగమునుండి ముక్తి పొందడము ఒక సంవత్సరము, లేక 2 సంవత్సరాలు, నూరు సంవత్సరాలనుండి హెచ్చుకాలమునకు రోగమునుండి ముక్తి పొందడము కోసము ఆనందిస్తారు, అయితే మానసిక క్లేషములముక్తరవదల అన్యులు మానసిక రోగమునుండి ముక్తిపొందడము ఒకక్షణము కూడా ఆనందించేదిలేదు". 226

3) "లోభము, ద్వేషము మరియు మోహము ఈ మూడు రోగము యొక్క ముఖ్యప్రతినిధులు అయినాయి". 227

4) "ఎవరు స్నేహితులను నమ్మరో, అస్థిర చిత్తుడో మరియు మిత్రులలో చెడుగావర్తించేవాడో, ఆతని ఆరోగ్యము సరిగా ఉండేదిలేదు". 228

5) రోగమును (జన్మ) ముందేరాకుండా చేయడము నివారణకంటే ఉత్తమమైనది'. 229

6) శరీరము రోగమునకు గురిఅయినపుడు మనసును దుర్భలము కాకుండా ఉండనీ". 230

# 44. వైరాగ్యము (విరాగ)

1) "చక్షువిన విషయములో లౌల్యమువద్దు గ్రామకథలనుండి చెవులను మూసుకొ (రక్షించుకొ) మరియు లోకములో దేనిని స్వీకరించవద్దు". 231

2) దేనినైనాసాధించవలెనంటే ఎక్కువ దృడతా పూర్వకముగా శ్రమించు". వదులైన సమణజీవనమును కోరికలదూళును పూస్తుంది". 232

3) "లోకములో 5 కామలోకములలో మరియు ఆరవది అయిన చిత్తములో (పైన) ఆసక్తి లేకుండాఉంటే దుఃఖమునుండి ముక్తి దొరుకుతుంది". 233

4) "నియమములలో సంయమముతోఉండు. ఐదు ఇంద్రియములలో కాయగతాస్మృతి స్థాపించండి. వైరాగ్యము వృద్ధించేవాడిగాకానీ". 234

# 45. చింత

1) "జ్ఞానిపురుషుడు భవిష్యత్తు గురించి ఏవిధమైన భరవసను ఉంచుకోడు మరియు గతించిపోయినకాలము గురించి పశ్చాత్తాపముచెందడు". 235

2) జయము శతృత్వమును తయారుచేస్తుంది. ఓడిపోయినవాడు కుగ్గి శోకిస్తాడు. అయితే శాంతముగా ఉండేవారు జయాపజయములను విడచి సుఖముగా ఉంటారు". 236

3) అన్నిజీవరాశులు కొరతనుండి ఉన్నాయి మరియు అతి ఆశనుండి ఉన్నవి మరియు తృష్ణయొక్క గులాము అయినది". 237

4) "ఇదు కూడా సంభవనీయము చెడ్డవైద్యుని చేదుఅనుభవము అయినతరువాత మంచివైద్యుని నమ్మను బెదురుతారు". 238

# 46. బంధనములు

1) ఏ వ్యక్తియు పాపయుతమైన ఆలోచనలతో కూడిఉంటారో, ఏవరిబావోద్రేకములు భలమైనవిగా ఉన్నాయో, ఎవరు సుఖమువిడిచి వేరేమీచూడలేదో అటువంటివాని కోరిక వేగముగా పెరుగుతుంది. నిజానికి అతడు బంధనమును భలముచేస్తున్నాడు". 239

2) "ఏవేవి ఇనుమునుండి, మరనుండి లేక పగ్గమునుండి అయిన బంధనాలు ఉన్నాయో అవేవీభలిష్టముకాదు అని జ్ఞానులు పలుకుతారు. అయితే ఆభరణాలకుకానీ, వస్త్రాలకుకానీ, పిల్లలకోసము మరియు భార్యల ఆసక్తియే అత్యంతమైన బలిష్టవాద బంధనాలు అని జ్ఞానులు చెబుతారు. 240

3) ఎవరిలో ప్రియ మరియు అప్రియమైన భావనలులేవో అతనిలో భంధనాలులేవు. 241

4) "ఒకరు కోపమును విడువవలెను, అహంకారమును విడిచిపెట్టవలెను. ఒక్కరు అన్నిబంధములనుండి ముక్తిపొందవలెను, ఎవరు దేహ మరియు మనసుకు అంటుకొనిలేరో వారికి ఏవిధమైన నష్టము లేదు. 242

5) "ఏ విధముగా చేప జాలమును బేధించిబయటకువచ్చునో అదేవిధముగా బంధనములను నష్టముచేసి, నిలువకుండా ఉండే అభంగమైన అగ్నిఅయి సర్వభంధనములను కాల్చి (కత్తరించి) ఖడ్గమృగము మాదిరి ఏకాంతముగా సంచరించు". 243

# 47. విమర్శ

1) "మీకల్పనలను నమ్మవద్దు. మీనమ్మకాలకు నిర్ణయాలకు సరిపోతాయని ఎప్పుడూ స్వీకరించవద్దు. ప్రకటితమైన వార్తలకుకానీ, సంప్రదాయాలకుకానీ లేకా విని ఉండాను అని కానీ అటువంటివాటిని నమ్మవద్దు. తరతరాలనుండి వంశకముగా వచ్చినది అనికానీ, గాళివార్తలకుకానీ (లేక) సునిశ్చిత పూజ్య (పవిత్ర) గ్రంధాలలో ఉంది అనికానీ నమ్మవద్దు మరియు స్వీకరించవద్దు. 244

2) "ఇది ప్రమాణబద్ధ మరియు సాధారపూరితమైన దానినిగా చెప్పడమైనది అనినాకూడా నమ్మవద్దు, స్వీకరించవద్దు, వివేకవంతుడు జనులు అతనిగురించి ఏమైనా ఆలోచనచేయని, దానినుండి ప్రభావితముకాడు". 245

3) తర్కబద్ధమైనది అనికానీ మరియు ఊహకు దొరుకుతుంది అనికానీ అబిప్రాయమునకు సరిపోతుంది అనికానీ, దేనిని స్వీకరించవద్దు. ఎవరు అసారమైనదానిని సారమని సారమైనదానిని అసారమని మిథ్య గ్రహికలనుండి కూడి ఉన్నారో వారుఎప్పుడూ సారమును సాధించలేరు". 246

4) ఎప్పుడు మీకు కొన్నివిషయాలు అకుశలమైనవి మరియు చెడ్డది అని తెలుసుకుంటారో అప్పుడు దానినిత్యజించు మరియు ఎప్పుడు కొన్ని విషయాలు కుశలమైనవి మరియు హితమైనవి అనితెలుసుకుంటావరో దానినిస్వీకరించి అనుసరించడి". 247

5) ఏ ఏ విషయములనుండి ఇప్పుడు మరియు ముందే దుఃఖము అనుభవించవలసి వస్తుందో మరియు మనము మరియు పరులు దుఃఖముపడవలసి వస్తుందో అదే అకుశలమైనది". 248

# 48. పశ్ఛాత్తాపము


1) "పశ్చాత్తాపములో పాపవిముకతకానీ". 249

2) "మీతప్పులను అర్హులలో ధైర్యముగా నివేదించుకోండి". 250

3) "ఎవరు తన శ్రేష్ఠ పుణ్యకార్యములనుండి పాపమును మూస్తాడో అటువంటివాడు మేఘాలనుండి బయటికివచ్చిన చంద్రునిమాదిరి లోకానికి ప్రకాశము ఇస్తాడు. 251

4) "ఎవరిలో సత్య, ధర్మ, ధైర్య, మరియు త్యాగము ఉంటుందో అతను ఈ లోకమునుండి పరలోకమునకు పోయినతరువాత పశ్చాత్తాపము పడడు". 252

# 49. సాధన

1) "నాలుగురకాల జనాలు ఉన్నారు: 1) ఒకడు విద్యను అల్పముగా తెలుసుకుంటాడు. మరియు దాని ఫలమును పొందలేడు. 2) ఇంకఒకడు విద్యను అల్పముగా తెలుసకుంటాడు అయితే దానిపలమును విస్తారముగా అనుభవిస్తాడు, 3) మరి ఒకడు అపారముగా విద్యను సంపాదిస్తాడు. అయితే దాని ఫలము మాత్రము పొందలేడు. 4) మరి ఒకరు అపారమైన విద్యను తెలుసుకొని అపారమైన లాభమును సంపాదిస్తాడు". 253

2) రధమునకు నాలుగు చక్రాలు ఉన్నట్లు. దేవతలకు, మానవులకు నాలుగు ఆధారాలు ఉన్నాయి. వానినుండే వారు ధీర్ఘకాలము శ్రేష్టత్వము మరియు ఉన్నత పొందుతారు. అవి ఏవి అంటే 1) యోగ్యమైన స్థలములో నివసించేది 2) అర్హరితో కలవడము 3) స్వంతమైన వ్యక్తిత్వము వికాసించువుదు. మరియు 4) వెనుక పుణ్యమును సంపాదించి ఉండడము". 254

3) "నాలుగు విధములైన వ్యక్తులు ఉన్నారు; 1) ఒక వ్యక్తి వట్టి డాంబాలికముగా చెబుతాడు అయితే సాదించేదిలేదు. 2) ఇక్కడ వ్యక్తి డాంబికములేదు అయితే సాధిస్తాడు 3) ఇక్కడవ్యక్తి జంబముగా చెప్పేదిలేదు మరియు సాధించేదిలేదు. 4) ఇక్కడ సాధిస్తాను అని చెపుతాడు అదేవిధముగా కార్యములో దానిని సాదించి చూపిస్తాడు". 255

4) "ఏ విధముగా ఒకరి తల లేక తలపైనబట్ట కాలే (మండే) టప్పుడు దానిని ఆర్పడానికి ఏవిధముగా కార్యము చేయడానికి వస్తారో అదే విధముగా ఒకరు ఇచ్చాశక్తి నుండి, ప్రయత్నశీలతనుండి, జాగ్రత్తగా, లేనటువంటి కుశలస్థితులను తయారు చేసుకొని వానిని వృద్ధి చేసుకుంటాడు అదేవిధముగా మానసిక ప్రశాంతత మరియు ప్రజ్ఞాను ప్రాప్తించుకుంటాడు". 256

# 50. అడ్డంకులు

1) "పరిశుద్ధమైన సమాధికి మరియు ఉన్నతమైన జ్ఞానమునకు ఈ ఐదు అడ్డంకులు అయినవి. అవి అంటే 1) భోగాభిలాష 2) ద్వేషము 3) జడత మరియు సోమరితనము 4) అవిశ్రాంతి మరియు చింత 5) మరియు సందేహము". 257

2) "చిత్తముయొక్క 5 అడ్డంకులులను త్యజించి చిత్తముయొక్క సర్వస్థితులనుండి దూరముఅయి. అనాసక్తుడుఅయి, స్నేహమును (అంటుకోవడము) విడిచి ఖడ్గమృగముమాదిరి ఏకాంతముగా సంచరించు". 258

3) ఎవరు 50 జనాలను ప్రేమిస్తాడో అతనికి 50 శోకసన్నివేశాలు ఉన్నాయి.ఎవరు ఎవరినిప్రేమించేదిలేదో వానికి శోకము లేదు". 259

4) "ఎవరి మనసు అడ్డంకులనుండి కూడి ఉన్నదో,అతను చేయవలసినదానిని చేయలేడు. చేయకూడనిదానిని చేస్తాడు".260

5) ఏవరి మనసు అడ్డంకులనుండి ముక్తి పొందినదొ అటువంటిమనస్సు అణుకువలాంటిది, కార్యశీలము, ప్రకాశమానము, దృఢమైనది మరియు ఆల (లోతై) మైన ఏకాగ్రశీలమైనది అయి ఉంటుంది". 261

# 51. త్రాగుడు

1) త్రాగడము వలన అపాయములు అంటే; ఐశ్వర్యముహాని, కొట్లాడటము ఎక్కువకావడము. భీకరమైన రోగాలకు గురికావడము చారిత్ర్య నాశనము, సిగ్గులేనటువంటి వస్త్ర ధారనము. బుద్ధినాశనము మరియు కుఖ్యాతి పొందుతారు". 262

2) "ఈ ప్రపంచము ఎల్లప్పుడు అంటుకొని కాలేటప్పుడు ఈనవ్వు ఏమిటికి? ఈ ఆనందము ఏవిధమైనది? అంధకారములో మునిగిపోయిననీవు వెలుతురును వెతికేదిలేదా? 263

3) "ఎవరు ఎల్లప్పుడు మధ్యము అంగడిలలో ఉంటారో మరియు దానిలో ఆనందిస్తారో, వాడు నీటిలోపడినరాయి మునిగినట్లు, అప్పులవాడు అయి, తనకుటుంభమునకు అపఖ్యాతి తెచ్చి అవినీతిపాలగును". 264

4) "అతనికి సభలలో గౌరవము ఉండదు, అతని మాటకు మౌల్యము ఉండదు. అనావశ్యకమైన మాటలతో అతని సర్వ రహస్యము బహిరంగమౌతుంది; 265

5) మానవునికి 5 ఐశ్వర్యములు ఉంటాయి, అవి ఏవి అంటే : 1) ఆరోగ్యము 2) ధనము 3) మిత్రత్వము 4) శీలము మరియు 5) సమ్యక్ దృష్టి. అవి అన్ని త్రాగుడునుండి భ్రష్టము అయి, నష్టము అయిపోతాయి". 266

6) "త్రాగుడునుండి వ్యక్తిలో శీలము కనిపించదు అతని ఇతర శీలములు సడిలము అవుతాయి, అతని మనసు పాపకృత్యములకు సులభముగా జారుతుంది". 267

# 52. జూదము

1) జూజఆడేవాడు ఈ విధమైన అపాయములలో పడతాడు", గెలిచినవాడు ద్వేషములకు గురిఅవుతాడు, ఓడినవాడు ధనహానినుండి దుఃఖమును పొందుతాడు ధనహాని, అతని మాటకు మౌల్యము లేకుండా ఉంటుంది, అతను మిత్ర-బంధువులనుండి తిరస్కారమునకు గురి అవుతాడు. అతనికి వివాహమునకు స్త్రీని ఎవ్వరూ ఇవ్వరు మరియు అతను భార్యను పోషించలేని వాడు అవుతాడు", 268

2) ఎవరు జూదములో ఆనందిస్తాడో, త్రాగడములో ఆసక్తమైనవాడో, వ్యభిచారములో నిరతుడో, అసభ్యుల సంఘము చేరుతాడో, జ్ఞానుల సంఘము చేరడో అటువంటి వాని ఐశ్వర్యము క్షీణించుతుంది; 269

3) ఏవరు జూజాటలో తన సర్వస్వ ధనమును పోగొట్టుకుంటాడో అది అల్పమైనహాని అయినది.అయితే అన్నింటికంటే పెద్దహాని తథాగతర గురించి మనసును దోషముచేసుకోవడము అయినది. 270

4) "ఏవ్యక్తి స్త్రీలవెనుకపడతాడో, త్రాగుబోతో, మరియు జూజు ఆడతాడో సంపాదించిన సర్వధనమును నష్టముచేసే వాడో అదే అతని అవనతికి కారనము అయినది". 271

# 53. సోమరితనము

1) "యువకుడై ఉండి బలిష్టముగాఉండి ఎవరు శ్రమించలేదో సోమరిఅయి ఉన్నాడో,ఎవరు తనగురించి నిర్ధారములను సడలించి ఉన్నాడో అటువంటి సోమరి ఎప్పుడూ జ్ఞానమార్గమును తెలుసుకోలేడు". 272

2) ఎవరిలో పగులుపూట నిద్రించే అలవాటుఉందో, అతిచలి, అతిఎండ, చాలాసేపు అయినది అని సమర్థించుకొని తనకార్యములను ముందుకువేస్తాడో కేవలము అవకాశాలకు వేచిఉంటానో మరియు పోగొట్టుకుంటాడో అటువంటివాడు గృహస్థ జీవనమునకు అర్హుడుకాడు". 273

3) "సోమరియు వాతావరనము నెపముతోను, కాలము నెపముతోను, ఆకలి, దప్పిక నెపముతో ఏపనీ చేయదే ఉంటాడో అతనిలో క్రొత్త ధనము రాకుండా పాతది అంతా ఖాళీఅయిపోయి దరిద్రుడు అవుతాడు" 274

4) "సోమరి అయిన గృహస్థ మంచివాడుకాదు. సంయమములేనిసాధువు మంచివాడుకాదు, కోపముచేసుకునేజ్ఞాని మంచివాడుకాదు" 275

# 54. మూర్ఖుడు

1) "మూర్ఖునికి జ్ఞానము మరియు కీర్ధివచ్చేది అతనినాశనముకోసమే, అది అతని యశస్సును నాశనముచేసి అతని తలతిరిగిస్తుంది" 276

2) "అల్పజ్ఞమానవులకు పశువులమాదిరి మాంసముపెరిగిఉంటుంది కానీజ్ఞానముపెరగదు". 277

3) ఎవరు దోషరహితమైన శుద్ధ నిర్మలపురుషుని ద్వేషిస్థారో వారిపాపము ఎదురుదిక్కులోవస్తున్న గాలికి దుమ్మునువిసిరితే అదేమూర్ఖునిపైనే పడేవిధముగాఉంటుంది" 278

4) ఎవరిలో కొరత ఉంటుందో అతను కీర్తికోసము ప్రచారము చేస్తాడు, అయితే పూర్ణముగా ఉండేవారు శాంతముగాఉంటారు. మూర్ఖుడు అర్ధమునిండిన కుండవలె, అయితే పండితులు నిండిన జలాశయము మాదిరి ఉంటారు. 279

# 55. ప్రియమైనది

1) "కలహము, వివాదము, విలాపము, శోకము, పిసినారితనము, అహం, అభిమానము మరియు చాడీతనము ఇవన్నీ ప్రియమైనవి కనుక ఉత్పన్నము అవుతాయి.కలహము మరియు వివాదము స్వార్థమునుండి యుక్తమైనది మరియు వివాద ఉత్పన్నమునుండి చాడీతనము అవుతుంది". 280

2) "లోకములో ఏవిధమైన ప్రియ మరియు అప్రియములు ఉన్నాయో దానికారణమునుండే కోరిక ఉత్పత్తి అవుతుంది". 281

3) "ఇంద్రియవిషయముల స్పర్శనుండి సుఖ మరియు దుఃఖ వేదనలు ఉత్పత్తి అవుతాయి. స్పర్శలేకుంటే ఇవికానేకావు". 282

4) ఐదు రీతుల ప్రియమైన మరియు మనోరమమైన కామభోగములను త్యజించి శ్రద్ధాపూర్వకముగా గృహమును త్యజించి దుఃఖమును అంత్యముచేయి. 283

# 56. కోపము

1) "కోపముఉండేవాడు ఎంత కురూపి! అతను సుఖముగా పడుకోలేడు, అపార ఐశ్వర్యవంతుడైనను సహా అతను సదా పేదవాడే, కోపముతో నిండినవాడు అయి అతను తనక్రియ మరియు మాటలతో హింసించుకుంటా ఉంటాడు". 284

2) "నీకోపమును చంపు మరియు సుఖముగాఉండు, నీకోపమును చంపు మరియు నీవు దుఃఖించవు. కోపమును అన్నిరీతులలొచంపు దాని విషపూరితమైనవేరులను మరియు తీయని ముళ్ళులను తీసివేయి, కత్తిరించివేయి అటువంటి దానికి ఉదాత్తమైనవారు ప్రశంసించుతారు, కోపమును చంపినవాడు ముందేఏడువడు". 285

3) "కోపము చేసుకున్నమనిషి శత్రువుకు ఈవిధముగా చెడునుకోరుకుంటాడు. "అతడు కురూపికానీ, దుఃఖములో మునగనీ, ఉన్నతి చెందకుండా ఉండనీ, పేదవాడుకానీ, కీర్తిలేకుండాపోనీ, మిత్రులులేకుండాపోనీ, దుర్గతిపొందనీ, అయితే ఆవిధమైన కోరిక పరిణామము నుండి అతనే ముందే కురూపిఅవుతాడు, దుఃఖవంతుడు అవుతాడు, మిత్రులను పోగుట్టుకుంటాడు మరియు దుర్గతికిపోతాడు". 286

4) ఈ విధముగా మీకుమీరే శిక్షణ చేసుకొని: "మేము ఆకాశము మాదిరిగా శత్రుత్వభావము లేనిదే, కోపము, ద్వేషము లేకుండా, స్నేహతో ఈ జగత్తును విశాల అనంతమైన, కొలతకు మీరి వెలగించుతారు. 287

# 57. భయము

1) "ఏ విధమైన భయము ఉదయిస్తుందో అవన్నీ మూర్ఖుని మనసులో ఉద్భవిస్తుంది, జ్ఞానిలో కాదు" 288

2) "ఏకాంత ఫలరసమును త్రాగి, శాంతి రసము ఆస్వాదమును పొందినవాడు, పాపము లేనివాడు అవుతాడు, ధర్మరసమును ఆస్వాదించినవాడు భయములేనివాడు అగును"! 289

3) నాలుగు రకాల భయములు ఉన్నాయి. అవి అనగా;1) జన్మభయము, 2) రోగభయము, 3) వృద్ధాప్యభయము, 4) మరణభయము ! 290

4) మరియు నాలుగు రకాల భయములు ఉన్నాయి. అవి అనగా; 1) అగ్నిభయము, 2) నీళ్ళభయము 3) రాజులభయము, 4) మరియు దొంగళభయము.

5) "మరియు నాలుగు రకాల భయములు ఉన్నాయి; 1) స్వనిందనభయము, 2) పరనిందనాభయము, 3) శిక్షభయము మరియు 4) దుర్గతిభయము". 292

6) ప్రియమైనదానినుండి శోకము ఉద్భవించును, ప్రియమైనది కనుక భయము పుడుతుంది, ఎవరు పూర్ణముగా ప్రియమైన భావనమునుండి ముక్తులో వారికి శోకములేదు, భయము ఇంక ఏక్కడ!" 293

# 58. ధైర్యము

1) "దుఃఖము స్పర్శ అయిననూ సహా భిక్షువు ఏడువకుండా ఉండనీ, భవదతృష్ణ చేయకుండా ఉండనీ మరియు భయానకముతో కంపితము కాకుండా ఉండనీ". 294

2) ఎవరు సమాధిలో ఉన్నత స్థితిని ప్రాప్తించుకున్నవాడో అతడు ధైర్యముగా సంచరించును, ధైర్యముగా నిలబడును, దీనికి కారనమేమి? ఎందుకంటే అతడు పాపపు యోచనలకు అతీతుడై ఉండును. 295

3) "భయము మరియు మరణము ఎదురైనపుడు నా మనస్సు ఆహ్లాదకరమైనది. ఈ ఉత్సాహస్థితిలో శత్రువులను జయించినాను. నేను జీవనము పరిత్యాగము చేసివేసినాను. ప్రతికేదానికి ఆశించే ధీరుడు ఎప్పుడూ పరాక్రమసాహసము చేయలేడు". 296

4) "అర్థము - వినిమయము తెలుసుకొన్న జ్ఞాని ఆపద ఎదురైనపుడు ఎప్పటికీ భీతిచెందడు. దానిని చూసిన ఆతని శత్రువులు అతని వికారములేని ముఖమును చూసి దుఃఖించుదురు'. 297

5) అపాయము విషయములో విపత్తును ఒప్పుకోవాలి. భవిష్యద భయమునుంచి రక్షించుకోవాలి. ధీరపురుషుడు రాభోవు అపాయములనుంచి తప్పించుకొనుచూ ఉభయలోకముల రక్షణ చేస్తాడు. 298

6) "గ్రామములో కూడా భయములేకుండా ఉంటాను, అరణ్యములో కూడా నాకు భయములేదు. రుజుమార్గములో కూడినటువంటి మైత్రి మరియు కరుణతో కూడి ఉన్నాను". 299

# 59. పాపము

1) "పాపమును 'అది నాకు రాదు' అని అల్పము అని భావించవద్దు. ఏ విధముగా కుండ బిందువులనుండి నిండిపోతుందో అదేవిధముగా పాపియు తనను పాపముతో ముంచుకుంటాడు". 300

2) "ప్రతి ఒక పాపము చేసే వానికి ఏక్కువభాధను ఇస్తుందేకానీ నిరపరాధికి కాదు". 301

3) "మూర్ఖుడు తాను పాపము చేసేటపుడు దానిని తేనె మాదిరి తీపి అని భావించుతాడు .అయితే దాని ఫలము అనుభవించేటపుడు దుఃఖములో పడి దుఃఖము అని తెలుసుకుంటాడు". 302

4) ఇనుములో పుట్టే తుప్పు ఇనుమునే తిన్నట్లు పాపిని పాపము దుర్గతిలో పడవేస్తుంది". 303

5) "చేతిలో గాయము లేకుంటే ఒకరు విషమును తీసుకొనిపోవచ్చు ఏవిధముగా విషము చేతికి ప్రతిక్రియచేయలేదో అదేవిధముగా పాపముచేయని వానికి ఏనష్టము లేదు" 304

# 60. జ్ఞాని

1) "చంపడము, దొంగతనము, అపద్ధము, మధ్యపానము మరియు వ్యభిచారము ఇవి జ్ఞానులనుంచి ఎప్పుడూ ప్రశంసను పొందలేవు" 305

2) "జ్ఞాని తన వర్తనను ప్రతిరోజూ పరీక్ష చేస్తూ ఉంటాడు". 306

3) ఒకరు పరులు ఏమిసాధించినారు మరియు ఏమిత్యజించినారు అని పరుల తప్పును వెతకకుండా ఉండనీ. బదులుగా నేను ఏమి సాధించినాను మరియు దేనిని త్యజించలేదు అని అన్వేషించనీ". 307

4) కార్యములే మానవుని శ్రేష్ట మరియు శుద్ధునిగా చేస్తాయి". 308

5) "సాధువులు ప్రతిఒక్క ఆస్తిని త్యజించుతారు.సంతరు భోగమునకు ఆతురతపడరు మరియు జ్ఞానులు సుఖమునకు మరియు దుఃఖమునకు గురిఅయినపుడు ఎక్కువగా సంతోషమును కానీ దుఃఖమును కానీ వ్యక్తపడచరు. 309

6) "తనకు తోచినట్లు తీర్మాణము చెప్పే వాడు ధర్మనిష్ఠుడు కాదు, వివేకవంతుడు మంచి మరియు చెడును అన్వేషించి చెపుతాడు". 310

# 61. స్త్రీ

1) "దుశ్చరితము స్త్రీ కి మలము, జిపుణతనము జ్ఞానికి మలము, సర్వ చెడు కార్యములు ఇప్పుడూ మరియు ముందునూ మలమే అయినది". 311

2) కొంతమంది స్త్రీ లు, పురుషులకంటే ఉత్తములుగా ఉంటారు, ఓ మహారాజా వారిని బాగుగా పెంచుము,వారు శీలవంతులుగా ఉంటారు, శ్రేష్టసతికి చక్రవర్తి వంటి అత్యుత్తమ కుమారుడు పుడతాడు". 312

3) స్త్రీ యు ధార్మికరాలుగా ఉండవలెను, పాపములకు సిగ్గు, భయపడేటట్లు ఉండవలెను కోపము, అసూయనుండి దూరముగా ఉండవలెను, సంశయముతో ఉండకూడదు, దానగుణము ఉండవలెను, శీలవతి అయి ఉండవలెను, కార్యదక్షళు, జాగరూకరు, జానెయు, దూరదృష్టి ఉండేవారు అయి ఉండవలెను. 313

4) "ఓ గౌతమీ, కొంతమంది స్త్రీ లు అరహంతలు అవుతారా?" అని సంశయముతో ఉన్నారు చూపించు నీయొక్క అతిమానవశక్తిని, నివారించు వారి సందేహమును.” 314

5) "అన్ని ప్రక్కలా పురుషులే పండితులుకారు, కొన్ని సమయాలలో స్త్రీ లు బుద్ధివంతులు అయి ఉంటారు". 315

# 62. సేవ

1) "సమాజ సేవ యొక్క నాలుగు విధములు 1) దానము చేసే వారుగా ఉండడము 2) సభ్యమైన మాట 3) సమదర్శిత్వము 4) శీలము. చక్రానికి కడ్డీలు ఉన్నట్లు దీనినుండి సమాజము సాగుతుంది". 316

2) "ఎవరు సమాజము సేవచేయుటకు ఇష్టపడుతారో వారు సర్వులకు మిత్రులు అయి ఉండవలెను. ఎవరికి సహాయము చేయవలెనో వారి ఆవశ్యకతను తెలుసుకోవాలి, దానికావలెను, క్షమావంతుడు, సహనము ఉండేవారు అయి ఉండవలెను. అటువంటివారు ఖ్యాతిపొందుతారు". 317

3) మీరు సహనశీలురు కావలెను, కరుణాభరితులు కావలెను, ఎల్లప్పుడూ సేవామనోభావముతో కూడుకొని ఉండవలెను. 318

4) "బహుజన సుఖముకోసము, బహుజనహితము కోసము, లోకానుకంపముతో చలించండి, సేవ చేయండి". 319

5) పువ్వుల రాశినుండి అనేక హారములను చేసే విధముగా మానవుడు అయినతరువాత అనేకమైన సత్కార్యములను చేయవలెను". 320

6) "మేము పరులను సరిచేయడములో ఓడిపోతే, మమ్మల్ని ఎవరు చూసుకుంటారు". 321

# 63. పుణ్యము

1) "సత్కార్యములు చేయటములో తొందరపడు, చెడు నుండి నీమనసును నియంత్రించు, ఎవరి మనసు కుశలకార్యములను చేయను వెనుక, ముందుచూస్తుందో లేక నిధానిస్తుందో అతని మనసు పాపములో రమించుతుంది". 322

2) "నాకు పుణ్యము తట్టదు అని పుణ్యమును అల్పము అని అలక్షించవద్దు, ఒక్కొక్కహని నుండి నీరుపాత్ర నిండినట్లే పుణ్యమును జానను నింపుతాడు". 323

3) "అసహిష్ణులలో క్షాంతిశీలను, క్రూరులలో సాధువు మరియు లోభులలో విరాగికానీ". 324

4) "కుశలకార్యములు మానవునికి అత్యుత్తమ జన్మ ప్రాప్తింప చేస్తాయి". 325

5) "పుణ్యమును సంపాదించే మూడు విధానాలు ఉన్నాయి' 1) దానపాలన, 2) శీలపాలన మరియు 3) సమాధిప్రాప్తి". 326

# 64. పుణ్యగ్రంథాలు

1) "పుణ్యగ్రంథాలనుండి కొంచమే తెలుసుకున్ననూ, దానిమీదిరే నడుచుకొని రాగము, ద్వేషము మరియు మోహమును త్యజించి సరిగా తెలుసుకొని, ఇక్కడి మరియు పరలోకము యొక్క దేనికీ అంటుకోకుండా అతను అరహంతుల ఫలములలో భాగి అవుతాడు. 327

2) "సుగంధరహితమైన సుందరమైన పుష్పము ధరించిన వానికి ఆనందము ఇవ్వదు. అదేవిధముగా గాథను అనుసరించనివాడు దాని నిజమైన లాభమును పొందలేడు". 328

3) మీరు ఏన్నో పవిత్ర గ్రంథములను చదివి ఉండవచ్చు.చాలా మీరు మాట్లాడి ఉండవచ్చు అయితే దానిప్రకారము ఆచరణ లేకుంటే ఏమి లాభము ఉన్నది. 329

4) గురువు యొక్క భోధనలలో గమనము ఉంచు, అతని వ్యక్తిత్వముపైనకాదు. భోధనయొక్క అర్థములలో గమనించు, కానీ అక్కడ ఉన్నట్లు కాదు. నీయొక్క ప్రజ్ఞాయుతమైన మనసుకు ప్రాధాన్యతమును ఇవ్వు కానీ తార్కిక గ్రహికలకుకాదు". 330

# 65. కర్మ

1) "నేను క్రియను భోధిస్తాను అదేవిధముగా అక్రియను భోధిస్తాను నేను కుశలమాట, కుశలకార్యము మరియు కుశల మనసిన భావనను భోధిస్తాను, అదేవిధముగా అకుశలమాట అకుశలకార్యము మరియు అకుశలచిత్త నాశము అక్రియ భోధిస్తాను". 331

2) "మూర్ఖులు మాత్రము అదృష్టదినమునకు వేచి ఉంటారు, అయితే ప్రయత్న శీలునికి ప్రతిదినమూ అదృష్టమే అయి ఉంటుంది". 332

3) ఏ విధమైన బీజము విత్తినావో అదేవిధమైన ఫలమును పొందుతారు. అదే విధముగా మంచిని చేసే వాడు మంచినే పొందుతాడు మరియు చెడును చేసే వాడు చెడునే పొందుతాడు. 333

4) "లోకము కర్మనుండే నడచి వచ్చినది.ప్రజలు కర్మనుండే బంధితమై ఉన్నారు". 334

5) "ఆకాశములో కానీ లేక సాగర మధ్యములో కానీ లేక పర్వతగుహలలో కానీ, పాపి వాని యొక్క ఫలమును నుండి తప్పించుకునేటువంటి స్థలము ఈ జగత్తులో ఎక్కడాలేదు". 335

# 66. అవినీతి

1) "నిద్రలో ఆనందించడము, జతలలో ఆనందించడము, సోమరిగా ఉండడము, ముంగోపము, ఇవి ఒక్కరి అవనతికి కారనములు అయినవి". 336

2) "అపార ఐశ్వర్యము నుండి ధనము మరియు ఆహారమునుండి కూడి ఉండి ఒక్కరే తన సంపత్తును (సంపదను) అనుభవిస్తూ ఉంటే, అది వాని అవనీతికి కారణము అవుతుంది". 337

3) ధర్మమును ప్రేమించేవాడు ఉన్నతుడు మరియు ధర్మధూషణ చేసే వాడు అవినీతి ఉన్నటువంటివాడు" 338

4) "ఎవరు సమర్ధులు అయి ఉండి వృద్ధులు అయినటువంటి తల్లి దండ్రులను పోషించరో అదే అతని అవినీతికి కారణము అయినది'. 339

5) "ఏవ్యక్తి స్త్రీల వెనుక పడి ఉంటాడో, త్రాగుభోతో మరియు జూజు ఆడేవాడొ, అదే వాని పరాభవమునకు కారనము అయినది". 340

# 67. మంగళకరము

1) "దానము ఇవ్వడము, శీలములో స్థిరముగా ఉండడము, బంధు సహాయము మరియు అనిందితకార్యములలొ ఉండడము ఇవి అత్యంత మంగళకరమైనవి. 341

2) "గౌరవించడము, నమ్రముగా ఉండడము, సంతృప్తి పొందడము, కృతజ్ఞతతో ఉండడము, మరియు ఉచిత సమయములొ ధర్మ శ్రవనము చేయడము ఇవి మంగళములలొ ఉత్తమమైనవి". 342

3) "సహనాయుతమైన క్షమాశీలమును కలిగి ఉండడము, సరియైన మాటనుండి కూడి ఉండడము, బిక్షువులను దర్శించడము, ఉచిత కాలమునకు ధర్మచర్చచేయడము ఇవి మంగళములలో ఉత్తమమైనవి". 343

4) తపస్సును ఆచరించడము, బ్రహ్మచర్యపాలన చేయడము, ఆర్యసత్యముల దర్శనము మరియు నిర్వాణము సాక్షాత్కారము ఇవి మంగళములలొ ఉత్తమమైనవి". 344

5) జ్ఞానములలొ మరియు కళలలో బహుకుశలముగా ఉండడము, శీలములలొ, శిక్షణలలొ వినయముగా ఉండడము, ఇవి మంగళములలొ ఉత్తమమైనవి". 345

# 68. సత్పరుషుల సంఘము

1) "జ్ఞాని అయినవానితో, ప్రజ్ఞావంతునితో, బహుశృతునితో, ప్రయత్నశాలునితో శ్రద్ధావంతునితో, శీలవంతునితో, ఆరోగ్యవంతునితో ఒకరు మిత్రత్వము చేయని". 346

2) సాధనమార్గములో పోతూ ఉండేవానికి మంగళకరమైన మార్గమును చూపించేటువంటి ఉత్తమమైన లేకా వానికి సమానమైన మిత్రుడు దొరకకుండాఉంటే వాడు ఒక్కడే కష్టపడి ఆమార్గములో పోనీ, అయితే మూర్ఖుని సహవాసము వద్దు". 347

3) "మూసి ఉన్న నిధిని చూపించినట్లు, ఎవరైనా ఒక వివేకి తప్పులను చూపించితే అటువంటి జాణ సంగమును చేయవలెను, అటువంటి సహవాసము శ్రేయస్సును చేకూరుస్తుంది, అది చెడును చేయదు". 348

4) "తరగ పుష్పమును ఆకులో కట్టినపుడు ఆ ఆకునూ సువాసన పొందుతుంది. అదే విధముగా జ్ఞానులను సేవించే మనిషి జ్ఞాని అవుతాడు". 349

5) "కాబట్టి, నక్షత్రముల జతలో చంద్రుని మాదిరిగా శ్రద్ధావంతుల, బాగాతెలిసినటువంటి, శీలవంతుల, కర్తవ్యశీలుల, శ్రేష్టుల, సత్పరుషుల, జ్ఞానుల జతలో ఉండు". 350

# 69. గురువు

1) "గురువు శిష్యునికి భోధించే మొదలు అతని మనసును గురించి తెలుసు కొనవలెను. భోధన ప్రసంగమునకు అనుగునముగా మరియు వినేవానికి అనుగునముగా ఉండవలెను". 351

2) ఉత్తమ గురువు వ్యర్థ విషయములను, అసంబద్ధ విషయములను, ఆపవలెను మరియు కరుణాభరితమైన మాటలను ఉపయోగించవలెను". 352

3) "ఒకరు ఇతరులకు భోధించేది తానే మొదలు పాలించి ఉండవలెను', తాను సరిగా నియంత్రితము అయి,ఇతరులను నియంత్రించవచ్చు నిజానికి తనను ఆధీనములో ఉంచుకోవడము కష్టకరము". 353

4) గురువు శిష్యుడు నేర్చుకోవలసినదంతయును బాగానేర్పిస్తాడు, శీలమును భోధిస్తాడు. ప్రతికళలోను కుశల అయ్యేటట్లు తరబీతి ఇస్తాడు,తాను నేర్చుకున్నదంతయూ నేర్పిస్తాడు. అతని మిత్రులముందర పొగుడుతాడు. అన్ని ప్రక్కలనుండి రక్షణను ఒదగిస్తాడు మరియు పాపమును అడ్డుకుంటాడు'. 354

# 70. యశస్సు

1) "ఒకడు వెయ్యిసార్లు వెయ్యియోధులను గెలువవచ్చు, అయితే తనను గెలిచినవాడు మాత్రము శ్రేష్ఠ విజయశాలి". 355

2) "నీ తప్పులను తెలుసుకో మరియు నీ అభివృద్ధిని గమనించు". 356

3) "శ్రేష్ఠప్రాప్తిలు అంటే; ప్రజ్ఞాభివృద్ధి, శీలాభివృద్ధి, దానహృదయము మరియు భక్తి". 357

4) సంయమ, ఏకాగ్రత, అప్రగ్రత, కాలమునకు తగిన నిష్క్రమణ దృఢ పరాక్రమి, ఈ గుణములు ఉండేవారు జయశాలులు అవుతారు". 358

5) "జ్ఞాని ఒకడు శీలములో సుస్థాపితము అయ్యి సమాధిని మరియు ప్రజ్ఞను వృద్ధించినపుడు అటువంటి ఉత్సాహవంతుడు మరియు ప్రజ్ఞావంతుడు బలమైన జాలమునుండి తప్పించుకోవడములో యశస్సును పొందుతాడు". 359

# 71. కశ్మలములు

1) వివేకవంతుడు తనలో ఉండే కశ్మలములను క్రమక్రమముగా క్షణక్షణమునకు తీసివేయవలెను! 360

2) "సుఖభోగములను త్యజించి అడ్డములేకుండా జ్ఞాని తన చిత్తమును కశ్మలములనుండి శుద్ధిచేస్తాడు". 361

3) "జ్ఞాపకము చేసుకోకుండా ఉండడము జ్ఞానమునకు మలము, సోమరితనము సౌందర్యమునకు మలము గమనము ఉంచకుండా ఉండడము ఇంటికి మలము, అజాగ్రత్త రక్షణకు మలము. 362

4) లోభము, మోసము, తృష్ణ, దప్పిక, చిత్తమలనము మరియు మోహమునుండి రహితముకా, ఏ విధమైన కోరిక కోరకుండా సంసారముయొక్క సర్వ ఆస్తిని త్యజించి ఖడ్గమృగము మాదిరి ఏకాంతముగా సంచరించు". 363

# 72. మిథ్యాదృష్టి (మూఢనమ్మకములు)

1) "మిథ్యాదృష్టి 3 విధములుగా ఉన్నది: నా యొక్క వెనుకజన్మ పరిణామము అని భావించేది. ప్రతి ఒక్కటి దేవుని లేక విధి యొక్క పని అని భావించేది. మరియు ప్రతి ఒకదానికి కారనమే లేదు అని భావించడము". 364

2) శుద్ధ వ్యక్తి లోకములో ఎక్కడా కల్పితదృష్టి పొంది ఉండడు అశుద్ధ వ్యక్తి మాయా మరియు అభిమానమును త్యజించి అనాసక్తముగా ఉండి మరియు ఏ కారణమునకైై వివాహములో పడవలెను. 365

3) అతనిలో ఆత్మ దృష్టికానీ మరియు భౌతికమైన దృష్టికానీ ఉండదు అతను ఇక్కడనే సర్వ దృష్టులను నష్టింపచేసెను". 366

4) "సిద్ధాంతము, శృతి, శీలవ్రతము మరియు విచారశీలత లోనే (లేక ఏదైనా ఒకదానితోనే) ఏ ఒక్కరూ శుద్ధము కాలేరు. ఎవరు పాపపుణ్యములలో అప్తముకారో, ఎవరు స్వత్యాగినో మరియు పాపములను చేయనివాడే శుద్ధము అవుతాడు". 367

5) "నేను ఇదే సత్యము" అని చెప్పే ది లేదు, అటువంటి విషయము ఎత్తి జనులు పరులను మూర్ఖులు అంటారు.వారు తమ తమ దృష్టిని సత్యసిద్ధము చేస్తారు మరియు పరులను మూర్ఖులు అంటారు. 368

# 73. ప్రజ్ఞావంతుడు

1) "ఎవరు వెనుకటి కశ్మలములను చెరిపి క్రొత్త కశ్మలములను ఉత్పత్తి చేయడో, కోరిక లేనివాడో, వాదములో ఆసక్తి లేనివాడో, దృష్టిలనుండి పూర్తిగా ముక్తి అయిన ఆ ధీరుడు సంసారములో మునగడు మరియు అతను తననిందెను చేసుకోడు". 369

2) "ఎవరికి దేహము మరియు మనస్సును గురించి సర్వస్వమూ మమతలేదో ఎవరు లేనిదానికి దుఃఖించరో అతను లోకములో జన్మగ్రహన చేయడు". 370

3) "ఏప్పుడు మీకు విషయములు అకుశలములు మరియు పాపమైనవి, తప్పుగా ఉన్నట్లు అనిపిస్తుందో, అపుడు నువ్వు వానిని వర్జించు మరియు అదేవిధముగా ఎప్పుడు మీకు కొన్ని విషయములు కుశలమైనవి, మంచివి (సరిఅయినవి) అనిపిస్తుందో వానిని స్వీకరించి ఆపనులను చేయండి". 371

4) "ఎవరు అసారమైనదానిని సారవంతమని (కల్పనలో వాస్తవము) మరియు సారమైనదానిలో అసారమును (వాస్తవములో కల్పనను) వెతుకుతారో వారు ఎప్పటికీ సారమైన దాని ప్రక్కకు రాలేరు". 372

# 74. అలక్షము

1) "అలక్షదష్టు నష్టకారిని ఇంకొకటి నేనుచూడలేదు. అలక్షము గొందలమును తయారుచేసి, జ్ఞాన విహీనునిగాచేస్తుంది. సర్వ అకుశలస్థితులను హెచ్చించుతుంది". 373

2) "ఎవరు కోరికలకు వశీభూతులో, సంసారిక సుఖములలో బంధితులో, వారి ముక్తి అతి కఠిణము అయినది, ఎందుకంటే వారు వేరే వారినుండి ముక్తి పొందలేరు. వారు భూత మరియు భవిష్యత్ మాటలను అలక్షముచేస్తారు. కేవలము వర్తమానములో కోరికలకు అంటుకుంటారు". 374

3) "పరమార్థము యొక్క ప్రాప్తికి సతత ప్రయత్నము చేయి, జాగ్రత్తగా ఉండు, ఆలస్యమును త్యజించు, దృఢసంకల్పము ఉంచు, స్థైర్య మరియు బలముతో కూడి ఖడ్గమృగముమాదిరి ఏకాంతముగా సంచరించు". 375

4) అలక్షము రజము అయినది, ప్రమాదము యొక్క కారనముతో రజము ఉత్పన్నము అవుతుంది. జాగ్రత్త మరియు విద్యలనుండి తన్న ముళ్ళళను తీసి పారవేయని". 376

# 75. ఇంద్రియ సుఖములు

1) "ఇది బంధనకారి దీనిలో అల్పస్వాదము ఉన్నది మరియు అపార దుఃఖము ఉన్నది, జ్ఞాని పురుషుడు ఇది పుండు అని తెలుసుకొని ఖడ్గ మృగము మాదిరి ఏకాంతముగా సంచరిస్తాడు". 377

2) లోకము ఐదు కామభోగములలో మరియు ఆరవదైన చిత్తములో ఆసక్తి లేకుంటే (త్యజించుతే) దుఃఖమునుండి ముక్తి దొరుకుతుంది. 378

3) "ఒకవేల కోరికలు ఉన్నవాడు, తృష్ణకు వశీభూతుడు అయినవాని కామభోగముల వస్తువులు (వ్యక్తులు) నష్టము అయితే అతను భాణము గ్రుచ్చినట్లు పీడితుడు అవుతాడు". 379

4) కాభట్టి వ్యక్తి ఎల్లప్పుడు స్మృతివంతుడుఅయి కామభోగములను పరిత్యజించవలెను. వాటిని త్యజించనీ, నావనుండి నీటిని తీసివేసి భవసాగరమును దాటిపోనీ". 380

5) "ఏవిధముగా స్వప్నములో చూసిన వస్తువులను జాగృతమైన తరువాత చూడలేరో అదే విధముగా ప్రియజనులను మృత్యువు తరువాత చూడలేము". 381

# 76. భిక్షువు

1) "కండ్లను క్రిందికి ఉంచి, వేగముగా నడువకుండా, ఇంద్రియములను సంయమము చేసిన, మనసును వశముచేసిన తీవ్రకోరిక మరియు కామవాసనలనుండి దూరముగా పోయి ఖడ్గమృగము మాదిరి ఏకాంతముగా సంచరించు". 382

2) "శబ్ధమునకు బెదరదే సింహముతో సమానముగా ఉండు, వాయువు మాదిరి క్రిందపడకుండా ఉండు, జలమునుండి వేరుకాకుండా ఉండే కమలమునకు సమానముకా, ఖడ్గమృగముమాదిరి ఏకాంతముగా సంచరించు". 383

3) "ఎవరు స్వయం తనదే రీతిలో నిర్మితమైన మార్గములో పోయి సంశయ రహితుడో, నిర్మాణప్రాప్తుడో, జనన మరణములను మీరినవాడో మరియు ఎవరికి పునర్జన్మ లేకుండా ఉంటుందో అతడే భిక్షువు". 384

4) "అన్నము మరియు పేయము, ఖాద్య మరియు వస్త్రములు దొరికినపుడు వానిని సంగ్రహణము చేయకుండా ఉండనీ. అవి అన్నీ దొరకనపుడు చింత చేయకుండా ఉండనీ". 385

5) "భిక్షువు క్రయ విక్రయములలో పాల్గొనకుండా ఉండనీ ఎక్కడా ఎవరినీ దూషించకుండా ఉండనీ, గ్రామములో ఎవరినీ దూషించకుండా ఉండనీ మరియు లాభము కోసము కోరికతో జనులను ఆకర్షించి మాట్లాడకుండా ఉండనీ". 386

# 77. నీచుడు

1) "ఎవరు మానవ, ప్రాణి మరియు అండజములను హింసించే వాడో, ఎవరికి ప్రాణులపైన దయయే లేదో, అతనిని నీచుడు అని భావించు". 387

2) "ఎవరు గ్రామములను, పల్లెలను నష్టము చేసే వాడో మరియు ఆక్రమనచేసే వాడో, ఎవరు కుఖ్యాత అయిన అత్యాచారియో ఆతనిని నీచుడు అనిభావించు". 388

3) "ఎవరు భలాత్కారమునుండి (లేక) ప్రేమనుండి సోదర సంభంధములలో మరియు మిత్రుల స్త్రీలను చూస్తాడొ అతనిని నీచుడు అని తెలుసుకో". 389

4) ఎవరుకూడా జన్మతోనే నీచులుకారు,లేక బ్రాహ్మణులు కూడా కారు, కర్మనుండే నీచులు అవుతారు మరియు కర్మనుండే బ్రాహ్మణులు అవుతారు". 390

# 78. మరణము

1) "చెట్లలో ఫలములకు రాలిపోయే భయము ఉన్నట్లే జన్మించిన జీవులకు నిత్యమూ మృత్యువు భయము ఉంటుంది". 391

2) "ఏ విధముగా కుమ్మరినుండి తయారయిన మన్ను పాత్రలు పగిలిపోయే (తునకలు) స్వభావము కలిగి ఉన్నవో అదే విధముగా జీవుల జీవనము ఉన్నది". 392

3) "ఈ రీతి నుండి లోకము మృత్యువు మరియు, వృద్ధాప్యమునుండి పీడితమైనది అందువలన ధీరపురుషులు లోకము స్వభావము తెలుసుకొని శోకము పడరు". 393

4) "విలపించడము వలన అల్పము ప్రయోజనము అయ్యేటట్లు ఉంటే బుద్ధివంత వ్యక్తి అదే విధముగా తనకు దుఃఖమును కలిగించుకోని, అయితే ఆవిధముగా కాకుంటే శోకించకుండా ఉండనీ, అది నిరర్ధకము". 394

# 79. వాద-వివాదము

1) "వాదియు పరిషత్తిన మధ్యలో తన్న వాదన సమర్థన కోసము ప్రశంసితుడు అవుతాడు. అతను మనసుకు అనుసారముగా నవ్వుతాడు మరియు అభిమానపడతాడు". 395

2) "వారు వివాద కామనతో పరిషత్తుకు పోయి ఒకరు ఇంకొకరిని మూర్ఖుడు అంటారు. విభిన్న గురువులను నమ్ముతా వారి ప్రశంసచేస్తారు మరియు తమను కుశలురు అని భావిస్తారు". 396

3) "ప్రశ్న అడిగినపుడు పరాజితుడుఅయి, ఆ పరాజయమును చూపించినపుడు ఆ నిర్భాస్త మనుష్యుడు విలపిస్తాడు, శోకిస్తాడు మరియు ప్రతివాది తనను ఓడించాడు అని యోచించి పశ్చాత్తాపముతో శోకిస్తాడు". 397

4) "ఈ వివాధము శ్రమనులలో తయారవుతుంది. ఈ విషయమును తెలుసుకొని వివాదమునుండి రహితముకానీ దీనినుండి ప్రశంసను విడిచి వేరే ఏ లాభము లేదు". 398

5) "అతను అభిమానమును వినాశకారనము అని తెలియకుండా అభిమానద మరియు గర్వముతో మాట్లాడతాడు. దీనిని చూసి కూడా వివాదములో పడిపోకుండా ఉండనీ. కుశల వ్యక్తులు దానిని శుద్ధి అని చెప్పలేరు". 399

# 80. బ్రహ్మచర్య

1) "అతి నిద్రావంతుడు కాకుండా ఉండనీ, ప్రయత్నశీలుడు కానీ మరియు జాగరూకుడుగా ఉండనీ, తూగడము, మాయావితనము, నవ్వు, హాస్యము, ఆట, క్రీడ మరియు మైథునము మరియు శృంగారమును త్యజించనీ". 400

2) "సర్పము పడగనుండి కాళ్ళను రక్షించు మాదిరి ఎవరు కామములను త్యాగముచేస్తాడొ అతను ఈ సంసారములో ఎచ్చరికనుండి విషపూరితమైన కోరికను త్యజించుతాడు". 401

3) "మొదలు అతని ఏ యశస్సు మరియు కీర్తి ఉంటుందో అది అంతా దీనినుండి (కామము) నష్టము అవుతుంది, దీనిని చూసి అయినా మైథునమును త్యజించే అభ్యాసమును చేయనీ". 402

4) ఎవరు కోరికలకు వశము అవుతారో మరియు భికారిమాదిరి యోచనచేస్తారో ఇటువంటివ్యక్తి పరులనుండి నిందెవిని మౌనము అవుతాడు". 403

5) "ఎక్కడివరకు నరనారియరికి ఉండే బంధనము అది ఎంత అల్పమైనాకానీ, దానిని తెంచివేయలేదో అంతవరకు పాలుత్రాగేదూడ పశువును అంటుకొనునట్లు మనిషియొక్క మనసు భంధనమునకు చిక్కుకొని ఉంటుంది". 404

6) "యవ్వనములో బ్రహ్మచర్యము పాలించకుండా ఉండేవాడు (లేక)ధనమును సంపాదన చేయనివాడు, గురి చేరని భాణములమాదిరి అప్రయోజకుడు అయి వెనుకటిది ఆలోచనచేస్తూ ముసలివాడై పడి ఉంటాడు." 405

# 81. వర్తన

1) "జరిగిపోయినదానిని అభినందన చేయకుండా ఉండనీ, క్రొత్త దానిని కోరకుండా ఉండనీ. పోయినదానిని గురించి చింతచేయవద్దు మరియు కోరికలలో మునిగిపోకుండా ఉండనీ". 406

2) "శరీరమునుండి ఏ కర్మచేయను పోతారో, దానినుండి మనకు మరియు పరులకు దుఃఖము అవుతుందేమోనని పరిశీలించవలెను, మరియు వర్తమానములో మరియు భవిష్యత్తులో సఖకారియేనా అని పరిశీలించవలెను, తరువాత కార్యము చేయవలెను". 407

3) "కొందరు వందిస్తారు మరియు కొంతమంది నిందిస్తారు, దాని ప్రతిక్రియగా సమానభావములో ఉండు, మనసును దూషితముగా చేయవద్దు. శాంతత మరియు వినీతుడు అయి సంచరించు". 408

4) "ఆలస్యరహిత చిత్తముకలవాడవుకా, అవిశ్రాంతి చింతన చేయకు, క్లేశరహిత మరియు అనాసక్తుడు అయి బ్రహ్మచర్య పాలనచేయి". 409

# 82. సమదర్శిత్వము

1) "పేదవాడు మరియు శ్రీమంతులు అనకుండా, శ్రేష్ఠ మరియు నీచులు అనదే ప్రతి ఒక్కరిని సమానముగా చూడు". 410

2) "ప్రాణులలొ ఒకటి నుండి ఇంకొకదానికి భేదము ఉన్నది. మానవుల శరీరములొ ఈవిధమైన భేధము దొరకదు. లోకములో ఏవిధమైన సైగలు ఉన్నాయో అవి కల్పితసూత్రములు అయినవి. అక్కడక్కడ కల్పించి లోకవ్యవహారము నడచివచ్చినది". 411

3) "నీవు ఏవిధమో అదేవిధముగా ఈ జీవులు అన్నీ మైత్రి మరియు కరునకు అర్హమైనవి". 412

4) భిక్షువులే, జీవులను వెతకడము అంత సులబముకాదు.వెనుక జన్మములో వారు మీ తల్లి అయి ఉండవచ్చు, తండ్రి అయి ఉండవచ్చు సోదరుడు అయి ఉండవచ్చు సోదరిఅయి ఉండవచ్చు, కొడుకుఅయి ఉండవచ్చు లేక కూతురు అయి ఉండవచ్చు. ఇక్కడ అస్తిత్వములు నిరంతరము వచ్చిపోతూనే ఉంటాయి". 413

# 83. జనప్రియత

1) "ఎవరు ధర్మమునకు అనుగుణముగా నడుస్తారో,సమానదృష్టి ఉన్నవారో,సత్యవంతులో మరియు కర్తవ్యమునకు అనుసారముగా పరిశ్రమచేస్తారో వారు జనులకు ప్రియము అవుతారు". 414

2) భోధించేవారు, సలహా ఇచ్చేవారు మరియు పాపమునుండి దూరముగా ఉండమని ఒత్తిచెప్పే వారు సత్పరుషులకు ప్రియము అవుతారు మరియు అసత్పరుషులకు అప్రియము అవుతారు". 415

3) "ఈ పని నాతోనే అయినది, ప్రతి కార్యము చిన్నది మరియు శ్రేష్ఠమయినది నాతోనే అయినది అని గృహస్తులు మరియు పబ్బజితులు భావించని". ఇటువంటి అభిలాష మూర్ఖమైనదిగా ఉంటుంది.దీనినుండి అతను కోరికలు మరియు అహంకారము పెరుగుతూ ఉంటుంది". 416

4) ఎవరి ఇంద్రియములు శాంతముగా ఉన్నాయో, సారధితో పలిగించిన ఉత్తమ అశ్వములమాదిరిగా ఎవరి అహంకారము నాశనము అయినదో, ఆశలనుండి ముక్తులో, అటువంటివారిని దేవతలు కూడా ప్రియమైన వారని భావించుతారు". 417

5) "ఏవరు శీలములో, దర్శనములో, సంపన్నరో, సుస్థాపితులో, సత్యములను సాక్షాత్ దర్శించినవారో మరియు ఏవరు తమకర్తవ్యములను పూరించినారో అటువంటివారిని జనులు ప్రియులు అని భావిస్తారు". 418

6) "ఎవరు శ్రద్ధాశీలసంపన్నులో, యశస్సును మరియు భోగసంపత్తును కలిగినవారు ఎవరు అయిఉన్నారో అతను ఎక్కడపోయినా, అక్కడ అంతా గౌరవము పొందుతాడు, పూజింపపడతాడు". 419

# 84. మిశ్రణ

1) "అసహిష్టులలో శాంతిశీలను, క్రూరులలో సాధువు మరియు లోభులలోవిరాగికాని". 420

2) "రాగమువంటి అగ్ని లేదు, ద్వేషమువంటి బంధనము లేదు మోహమును మించిన వల లేదు, తృష్టయంతటి నది లేదు". 421

3) "ధ్యానము నుండి ఆనందము మరియు శాంతములు ఉదయించుతాయి". 422

4) "చెప్పినదంతయూ విను, ముఖ్యమైనదానిని అంటిపెట్టుకో అర్థమైన దానిని మాట్లాడు, అయితే దేనికీ అంటుకోవద్దు". 423

5) కోపముతో మాట్లాడే మాట పదునైనకత్తివంటిది, దురాశ మరణాంతిక విషము అయినది, ద్వేషము భయంకర అగ్ని అయినది మరియు మోహము నల్లని మబ్బుఅయినది". 424

6) "ధానము మహాలాభమైనది, కృతజ్ఞతలేనిదే తీసుకోవడము మహానష్టము అయినది, సహనమే శ్రేష్ట రక్షాకవచము అయినది. శ్రేష్ట ఆయుధము అంటేప్రజ్ఞా అయినది". 425

7) అకుశల యోచనలు మహాడకాయితముఅయినది. శీలమే శ్రేష్ట ఐశ్వర్యనిధి అయినది. అజ్ఞానమునుండి ప్రపంచము పాడవుతుంది. స్వార్థ అసూయనుండి స్నేహము విరిగిపోతుంది. ద్వేషమే ప్రబల జ్వరము అయినది. బుద్ధులే శ్రేష్ట వైధ్యులు అయినారు". 426

# 85. సంశయము

1) "సంశయమువంటి భయానకమైన అలవాటు ఇంకొకటి లేదు సంశయము జనులను వేరుచేస్తుంది. సంశయము ముళ్ళవమాదిరి గ్రుచ్చుకుంటా ఉంటుంది. సంశయము ఖడ్గముమాదిరిగా చంపివేస్తుంది. సంశయము విషముమాదిరి మిత్రత్వమును పాడుచేసి సంభంధములను తెంచివేస్తుంది". 427

2) ఏవరు బుద్ధునిలో, ధర్మములో, సంఘములో, వినయములో సంశయము చెందుతాడో అతను శ్రద్ధ ఉంచడు. అతను కోపము చేసుకుంటాడు, అసంతుష్టుడుగా ఉంటాడు. ద్వేషించే మనసు కలిగి ఉంటాడు, మొండివాడు అయిఉంటాడు. అటువంటివారు రాగముతో కూడి ఉంటారు. వారు ధర్మములో అధికారము పొందలేరు". 428

3) "ఎవరికి బంధనములులేవో, ఎవరు పూర్ణప్రజ్ఞనుండి అన్ని సంశయములను లేకుండా చేసుకుంటారో మరియు అమరత్వమును సిద్ధించను సిద్ధుడో అతనిని నేను బ్రాహ్మణ (శ్రేష్ట) అని అంటాను". 429

4) "ఇక్కడి దానిని గురించి, ముందిన దానిని గురించి ఏ సంశయములు ఉన్నాయో అతడే అర్థము చేసుకొని మరియు పరులకు తెలిసినటువంటివి అయినా, ఆ అన్నింటినీ ధ్యానులు అయినటువంటివారు పరిహరించి విడిచిపెడతారు. శ్రద్ధనుంచి బ్రహ్మచర్య జీవనము పాలించుతారు". 430

# 86. స్వ-అవలంబనము

1) మీకు మీరే దీపము అయి, మీకు మీరే ఆశ్రయధాతలు అయి మరియు శ్రేష్టజ్ఞానమును మీ దీపముగా చేసుకోండి దానిని మీఆసరాగా చేసుకోండి వేరే ఏ శరణువద్దు". 431

2) "పరులతో అవలంబితము కావద్దు, మీ స్వ-శ్రద్ధను అభివృద్ధి చేసుకోండి". 432

3) ఏవరు తనను సమర్థ అని భావించుతానో అతను సామర్థ్యము ఉన్నవాడు సరి". 433

4) "మీకుమీరే నాయకులు, వేరే ఎవరు ఉన్నారు!" మిమ్మల్ని ఎదిరించి, మిమ్మల్ని అన్వేషించి". 434

5) "మీకు మీరే శ్రమించవలెను". 435

6) "ఒకనికి అతనే ఆశ్రయము అవుతాడు, వేరే ఏమీ ఆశ్రయము కాదు". 436

# 87. ఝూన (ధ్యాన)

1) మనస్సు ఏకము కావడమే సమాధి.నాలుగు స్మృతిపట్టానమే వానిధ్యాన విషయము అయినది. నాలుగు సమ్యక్ (సరిఅయిన) ప్రయత్నములే దాని సలకరణములు, ఇవి నిరంతర అభ్యాసము వృద్ధియే సమాధివృద్ధి. 437

2) నాలుగు విధముల ధ్యానములు ఉన్నవి; ఈ జీవనములోనే సుఖము లభించేటువంటిది. జ్ఞాన మరియు దర్శనమును ఇచ్చేటువంటిది. జాగ్రత్తను స్థాపించేటువంటిది మరియు అసవమును నాశనముచేసే ది". 438

3) "మైత్రియధ్యానమును అభివృద్ధిపరచు. దీనినుండి, ద్వేషము అంతము అవుతుంది, కరుణా ధ్యానమును అభివృద్ధిపరచు, దీనినుండి క్రౌర్యము అంత్యమవుతుంది. ముదితాధ్యానమును అభివృద్ధిపరచు దీనినుండి అసూయ అంత్యము అవుతుంది. ఉపేక్కాధ్యానమును అభివృద్ధిపరచు దీనినుండి ప్రియ అప్రియ భావము అంత్యముఅవుతుంది. అశుభాధ్యానమును అభివృద్ధిపరచు దీనినుండి సుందరత భావము అంత్యము అవుతుంది. అనిత్యధ్యానమును అభివృద్ధిపరచు దీనినుండి నేను అనేఅహం అంత్యమవుతుంది. అనాపానసతి ధ్యానమును అభివృద్ధిపరచు దీనినుండి మహత్ఫలము దొరుకుతుంది, అత్యంత లాభము దొరుకుతుంది". 439

4) చూచేటపుడు చూచేదానిలో మాత్రము ఆనముకా. వినేటపుడు వినడంలో మాత్రము ఆనముకా. జ్ఞానము తెలుసుకోనేటపుడు తెలుసుకోవడములో మాత్రము ఆనముకా". 440

5) సమాధిని అభివృద్ధిపరచి, సమాహితమైనచిత్తము ఉన్నవాడు యధాభూతముగా అర్థముచేసుకుంటాడు ". 441

6) ప్రశాంతతను పెంచినపుడు, మనసు అభివృద్ధి అవుతుంది. అపుడు లోభము నశిస్తుంది, ప్రజ్ఞను పెంచినపుడు సమదృష్టియు అభివృద్ధి అవుతుంది,అపుడు మోహము నశిస్తుంది". 442

# 88. చిత్తము

1) "మనసు స్వాభావికముగా పరిశుద్ధమైనది, మరియు పరిశుభ్రమైనది. అయితే భాహ్యవిషయములనుండి మలినము అవుతుంది, మరియు ఇంద్రియముల ప్రభావము మరియు మానసిక అంగాంగములనుండి మలినము అవుతుంది". 443

2) "మనోవేగముకంటే వేగముగా మరి ఏదీ వేగము పొందలేదు. మనసు ఎంత తొందరగా ఉదయించి నాశనము అవుతుంది, దానిని పోల్చడము అంత సులభముకాదు'. 444

3) పాడుపడిన ఇంట్లోకి వాననీళ్ళు వచ్చునట్లు అభివృద్ధి చెందని మనసులో కల్మశ(రాగ)ములు వచ్చును". 445

4) "శత్రువుకంటే ఎక్కువహాని, చెడ్డమార్గదర్శన మనసు చేస్తుంది, మాతా, పిత, మిత్రునికంటే ఎక్కువలాభము మంచి మార్గదర్శన మనసు చేస్తుంది". 446

5) "దృఢమనసుకు దుఃఖములేదు, మనసును జయించినవారు మృత్యువును జయించుతారు". 447

# 89. కర్మఫలము

1) "పూర్వజన్మములో జీవులను చంపడము వలన ఈ జన్మములో అల్పాయువు లభించుతుంది. జీవులపైన కరుణతో చంపకుండా ఉంటే ఈ జన్మములో ధీర్ఘాయువు లభించుతుంది. అదే విధముగా జీవులను హింసించేవాడు ఈ జన్మములో రోగాలను పొందుతాడు. వెనుక జన్మములో జీవులను హింసించకుండా ఉండేవాడు ఆరోగ్యముతో భలముతో ఉంటాడు. 448

2) "వెనుక జన్మములో పిసినారితనము మరియు దొంగతనముతో కూడి ఉంటే ఈ జన్మములో పేదరికము దొరుకుతుంది. దానమును వెనుక జన్మములో చేసిన ఫలమువలన ఈ జన్మములో శ్రీమంతునిగా పుడతాడు". 449

3) "వెనుక జన్మములో ద్వేషాసూయలతో ఉన్నవారు ఈ జన్మములో కురూపిలుగా పుడతారు. సహనము మరియు కరుణలను పాలించినవారు అత్యంత సుందరముగా పుడతారు". 450

4) "వెనుక జన్మములో పరుల యశస్సుకు, భాగ్యమునకు అసూయ పడినవారు ఈ జన్మములో అల్ప అనుయాయులను పొందుతారు, వెనుక జన్మములో మైత్రి మరియు ముదితా పాలించినవారు ఈ జన్మములో అపార అనుయాయులను పొందుతారు". 451

5) వెనుకటి జన్మములో ప్రశ్నించువుదు చర్చించువుదు, విశ్లేషించిన ఫలమువలన ఈ జన్మములో బుద్ధివంతులుగా పుడతారు, వెనుక జన్మములో అటువంటి సోమారి అయినవారు బుద్ధిహీనులుగా పుడతారు". 452

6) "వెనుక జన్మములో అహంకారము మరియు వినయరహితముగా నుండిన ఈ జన్మములో గౌరవము లేని ఇండ్లలో పుడతారు, అదేవిధముగా వెనుకటి జన్మములో వినయము మరియు గౌరవమునుండి నడచుకొని ఉంటే గౌరవము దొరికేటువంటి ఇండ్లలో పుడతారు". 453

# 90. గృహస్థ ధర్మము

1) "లోకములో సర్వ జీవులగురించి దండశస్త్రము త్యజించనీ అన్నిరీతుల దొంగతనము, త్యాగముచేయనీ, బ్రహ్మచర్యపాలన లేకున్ననూ పరస్త్రీలను సేవించకుండా ఉండనీ, అన్నిరీతుల అసత్యపు మాటలను త్యాగముచేయనీ, వారు మధ్యపానము చేయకుండా ఉండనీ". 454

2) "ప్రత్యేకపక్షము చతుర్ధశి, పౌర్ణమి, అష్టమీ మరియు ప్రతిహార్య పక్షములో ప్రసన్నమైన మనసునుండి అష్టాంగశీల పాలనచేయుము, భిక్షుసంఘములకు దానముచేయుము". 455

3) "ధర్మమునుండి (మాత-పిత) తల్లి దండ్రులకు సేవచేయనీ. ఏదైనా దార్మిక ప్రవృత్తిలో ఉండనీ, అతడు స్వయంప్రభా అనునటువంటి దేవలోకములో పుడుతాడు". 456

4) "అవేలలలో వీధులలొ తిరగడము వలన తనరక్షణకు, కుటుంబరక్షణకు, సంపద రక్షణకు, ఘనత రక్షణకు, అపాయము కాచిఉంటుంది". 457

5) విషమునుండి లేపితమైన బాణమును త్రాకితే ఇతర బాణములకూ విషము అంటుకొనునట్లు పాపులను సేవించువారు: అటువంటివారినుండి సేవించబడినవారు చెదరిపోతారు, పాపపరిణామము యొక్క భయము ఉన్న జ్ఞానియు పాపియ సంఘమును చేరడమువద్దు. 458

# 91. చెడ్డ మిత్రుడు

1) "నిర్లజ్య వ్యవహారము చేసే వాడు,అంతరంగములో అసహ్యించుకొనే వాడు, సామర్థ్యముయొక్క మాటవచ్చినపుడు లేదు అనిచెప్పే వాడు మిత్రుడు కాదు అని తెలుసుకొనవలెను. 459

2) ఎవరు ఏల్లప్పుడూ మిత్రుడు అనేచూపించుకొనేవాడో, జతలోనే వైమనస్వభావములో ఉండేవాడో మరియు దోషములను వెతుకుతా ఉండేవాడో వాడు మిత్రుడు కాదు. 460

3) "అల్పము ఇచ్చి మహత్తరమైనదానిని తీసుకొను వాడు, సహాయసమయములో భయముతో చేసే వాడు, ఏమైనా లాభముకోసమే కలిసే వాడు, స్వార్థ మిత్రుడు అయి ఉంటాడు, వాడు మిత్రుడు కాదు. 461

4) కష్టకాలములో నెపము చెప్పి జారుకొనేవాడు, తీపిమాటలుచెప్పే వాడు, ఒట్టి మాటలతో స్నేహము చూపించే మిత్రుడు ఈ రీతిలో ఉంటాడు.462

5) "పాపమునకు ప్రోత్సాహము ఇచ్చేవాడు, పుణ్యకార్యమునకు నిరాకరించేవాడు, ముందర పొగిడేవాడు, వెనుక నిందించేవాడు మిత్రుడు కాదు". 463

6) త్రాగుడుకు, జూజుకు, నాట్యస్థలములకు, వీధులలో తిప్పే వాడు ఇటువంటివాటికి ప్రోత్సాహమిచ్చేవాడు ఐశ్వర్యము నాశనముచేయను వచ్చిన శత్రువు అని తెలుసుకోవాలి. 464

# 92. అసత్పురుషుడు (సత్పురుషుడు కానివాడు )

1) "అసత్పురుషుడు అడగకుండా ఉండినను ఇతరులగురించి చాడి, నిందెలను చెబుతాడు . ఇంక అతనిని అడిగితే ఎంతచెప్పగలడు ". 465

2) "అదేవిధముగా అతనిని అడిగినపుడు ఇతరులగురించి పూర్ణముగా మరియు వివరముగా వారిని గురించి చాడి మరియు నిందె, రహస్యములన్నీ చెబుతాడు దీనివలన అతను అసత్పురుషుడు అని తెలియవలెను ". 466

3) "అదేవిధముగా అసత్పురుషుని, పరులగురించి మంచిని వినినాకూడా వారిగురించి ఏమీచెప్పడు , ఇంక అడగకుండా ఉంటే ఏ పాటి?'. 467

4) "అదేవిధముగా అసత్పురుషుడు అడగకున్ననూ వాని ప్రశంశలవానను కురిపిస్తాడు , ఇంక అడిగితే ఎలా ఉంటుంది? 468

5) "అదేవిధముగా అసత్పురుషునికి అతని గురించి అడిగినపుడు అతడు తనగురించి పూర్ణముగా మరియు వివరముగా స్వప్రశంస చేసుకుంటాడు , దీనివలన అతడు అసత్పురుషుడు అని తెలియవలెను ". 469

# 93. స్వ-నియంత్రణము

1) "కన్నులపైన సంయమము సాధువైనటువంటిది. చెవులపైన సంయమము సాధువైనటువంటిది. ముక్కు(వాసన)పైన సంయమము సాధువైనది. నాలుకపైన సంయమము సాధువైనది. 470

2) "శరీరముపైన సంయమము సాధువైనది. మాటలపైన సంయమము సాధువైనది. మనసుపైన సంయమము సాధువైనది. అన్నివిషయములపైన సంయమము సాధువైనది. సర్వ విషయములపైన సంయమము ఉండే భిక్షువు సర్వ దుఃఖములనుండి విముక్తుడు అవుతాడు". 471

3) చేతులగురించి నియంత్రన, పాదములగురించి నియంత్రన, మాటలలో నియంత్రన మరియు ఉత్తమమైనటువంటి వాటిలో (మనసులో) నియంత్రణ చేసుకున్నవాడు, తనలోనే ఆనందము పొందుతాడు. సమాహితుడు అవుతాడు. ఏకాంతముగా, తృప్తుడు అవుతాడు. అటువంటివారిని భిక్షువు అంటారు". 472

4) "జ్ఞానులు పనిలో నియంత్రితమై ఉంటారు. మాటలలో నియంత్రితమై ఉంటారు. యోచనలో నియంత్రితమై ఉంటారు. నిజానికి వారు పూర్ణ నియంత్రితమై ఉంటారు". 473

# 94. ఏకాంత జీవనము

1) "ఒంటరిగా నివశించు, ఏకాంతములో ఆనందించు, అంతరంగములో శాంతి ఉండనీ, చిత్తము సమాహితతో ఉండనీ, ధ్యానముగురించి అలక్ష్యము చేయవద్దు". 474

2) ఏకాంతముగా ఒక్కడే తిరుగువాడు ఒక్కడే పడుకొనువాడు తననుతానే దండించుకొనే ఒంటివాడు వనవాసమునుండి ఆనందపడతాడు 475

3) "ధర్మమునువిని దాని అర్థమును తెలుసుకొని ఆనందపడు ఏకాంతవాసియు సుఖముగా ఉంటాడు. ప్రాణులతో సంయమముతో, వైరరహితముగా, రాగరహితముగా ఎవరు నేను, నాది అనే భావనను వదలపెట్టునో వాడే పరమసుఖి అవుతాడు". 476

4) "బుద్ధ భగవానుని ఆ సత్యమువినుము. గుంపులో ఉండేవానికి పూర్ణవిముక్తి అసంభవము, దానిని తెలుసుకొని ఖడ్గమృగము మాదిరి ఏకాంతముగా సంచరించు". 477

# 95. దేవుడు

1) "ఎవరికి కన్ను ఉందో అతను రోగభరితమైన దృశ్యములను చూస్తాడు, ఎందుకు సృష్టికర్త తన్న జీవులను సరిగా ఉంచలేదు? అతని శక్తి మితియే లేకుండా సర్వశక్తివంతమైనదియు ఎందుకు అతని హస్తము (చేయి) ఆశీర్వదించను అపురూపముగా వస్తుంది? ఎందుకు అతను సర్వులకూ సుఖము ఇవ్వరూ? ఎందుకని మోసగాళ్ళు, అపధ్ధముచెప్పువారు మరియు మూర్ఖులు ఉన్నతి పొందుతారు, దేనికి అసత్యమే సదా జయశాలి అవుతుంది? సత్య మరియు న్యాయము ఎందుకు ఓడిపోతుంది, నేను మీ సృష్టికర్తను న్యాయరహితులలో ఒకరు అని తీర్మానిస్తాను. ఎందుకంటే జగత్తు యొక్కతప్పు భావణి నిర్మాతలు అయిఉన్నారు". 478

2) ఒకవేల సర్వశక్తుడైన దేవుడే ఉండి ఉంటే ప్రతిజీవి యొక సుఖమునకు(లేక) శోకమునకు మరియు పుణ్యమునకు లేక పాపమునకు(సృష్టి కర్తయే మూలకారణకర్త అయి) ఆ దేవుడే పాపము యొక్క కళ ఉన్నవాడు అవుతాడు. మానవ కేవలము ఆతని కోరిక ప్రకారము వర్తించుతా ఉన్నాడు అంతే". 479

3) "మిథ్యాదృష్టిలు 3విధములుగా ఉన్నవి: 1) అన్నీ మన వెనుక జన్మ పరిణామము అని భావించడము, 2) ప్రతియొక్కటి దేవుని మరియు విధి ఆట అని భావించడము మరియు 3) ప్రతియుక్కదానికి కారణమే లేదు అని భావించడము". 478

# 96. అవలంబనమునుండి ఉదయము

1) "ఎవరు కార్యకారణ సంబంధి ఉదయమును తెలుసుకుంటారో వారు ధర్మమును తెలుసుకుంటారు. మరియు ఎవరు ధర్మమును తెలుసుకుంటారో వారు కారణకార్య పరిణామముల వచ్చిపోవడములన్నింటిని తెలుసుకుంటారు". 481

2) యోచనలు పదాలనుండి వ్యక్తము అవుతాయి, పదములు క్రియను వ్యక్తపరుస్తాయి. క్రియెయు అభ్యాసము అవుతాపోతుంది. అభ్యాసము వ్యక్తిత్వమును నిర్మాణముచేస్తుంది, అందువలన మీయోచనలను గమనించుము, వాటియొక్క హదిని జాగ్రత్తగా వీక్షించుము, మరియు సర్వజీవుల హితమునకు మైత్రియు ప్రసరించని". 482

3) ప్రతిఒక్కటి ఉదయించువుదు మరియు అస్తమించువుదు కారణము మరియు పరిస్థితులనుండియే అయినది, ఏదైతే పూర్ణముగా ఏకైకముగా (ఒకేఒక్కటిగా) అస్థిత్వములో ఎల్లప్పుడూ ఉండలేదు. ప్రతిఒక్కటి మిగిలిన ప్రతిఒక్కటిలో సంబంధమును పొందిఉన్నది". 483

4) "ఈ శరీరము తననుండీ తానేకాలేదు. ఇతరులనుండి దుఃఖము రూపుకాలేదు. కారణమునుండి ఇవి అయినవి కారణమును త్రెంచుతే ఇది లేకుండాపోతుంది". 484

# 97. అశుభము

1) "ఈ శరీరము జీర్ణము అయిపోతుంది, రోగములగూడు ఊడిపోవు మాదిరి, చెడు నిండిన ఈ మాంసపు ముద్ధపగిలిపోతుంది. మరణములో ఇది అంత్యము అవుతుంది". 485

2) "పావురము రంగు కలిగిన ఈ ఎముకలు, శరత్కాలములో చెల్లాచెదురు అయి పడిఉన్న ఎండిపోయిన సొరకాయిబురుడలు మాదిరి. అదేవిధముగా వాటినిచూసి ఏవిధముగా ఎవరైనా వాటిలో ఆనందముపడవచ్చు". 486

3) "ఎప్పుడు అతను చచ్చిపోతాడో అప్పుడు కట్టెమాదిరి పడిఉంటాడు. కందురంగుకు శరీరముతిరుగుతుంది, శ్మశానములో అతనిని పారవేస్తారు. మరియు సోదరబంధువులతో ఆపేక్షరహితుడవుతాడు". 487

4) "అతనిని కుక్కలు, నక్కలు, గద్దలు, కీటకములు, కాకులు, రాభందువులు మరియు అన్యప్రాణులు తింటాయి". 488

5) "ఈ శరీరము ఏవిధముగా ఉందో అతనూ అదేవిధముగా, ఇది ఏవిధముగా ఉందో అదేవిధముగా అతనుకూడా, అందువలన తన మరియు పరులగురించి రాగమును త్యజించనీ". 489

6) దేహము బురుగు రాశిమాదిరి, వేదన నీరుగుళ్ళమాదిరి, గ్రహించడము మరీచికమాదిరి, సంఖారము అరటిచెట్టుమాదిరి జ్ఞానమును భ్రమమాదిరి ధ్యానులు ఉన్నది ఉన్నట్లు తెలుసుకుంటారు. 490

# 98. అనిత్యము

1) "అన్ని సంఖారములు అనిత్యము అని ఒకరు ప్రజ్ఞనుండి తెలుసు కున్నపుడు, అతను దుఃఖమునుండి విముక్తుడవుతాడు". 491

2) "అహో! ఈ జీవనము అల్పమైనది. నూరు సంవత్సరములకంటే మొదలే మానవుడు మృత్యువును పొందుతాడు. ఏవరు దీనికంటే అధికముగా జీవిస్తారో వారుకూడా వృద్ధాప్యము ప్రాప్తిచేసుకొని మృత్యువు పొందుతారు". 492

3) లోకము అంతా అసారమైనది. అన్నిదిక్కులూ విచలితమైనవి. కల్యాణస్థానమును వెతుక్కుంటూ నేను ఎక్కడా ఆపదనుండి తప్పించుకోవడము చూడలేదు". 493

4) "జీవితము భ్రమ అయినది. స్వప్నముమాదిరి, నీడమాదిరి, నీటిబుడగమాదిరి ఉంది. ఇక్కడ ఏదీ నిత్యముకాదు, శాశ్వతముకాదు, ఏదీ కోపమునకు అర్థముకాదు, వివాదమునకు అర్థముకాదు, ఏదీలేదు". 494

# 99. అనాత్మ

1) ఈ దేహము నేను కాదు. ఈ దేహమే నేను అయి ఉంటే శరీరమునకు రోగమే వస్తుండడములేదు". 495

2) "ఎవరు "ఇది నాది" అని ఎప్పటికీ యోచనచేయకుండా ఉంటానో అతనికి, ఏదో కొరత ఉంది అని అనిపించేదిలేదు. ఈ విధముగా అతడు ఎప్పుడూ నష్టముగురించి చింతకులోనుకాడు". 496

3) "ఎవరికి ఏవిధమైన వస్తువిషయములో "ఇదినాది" మరియు ఇది పరులది ఈ విధముగా అనిపించేది లేదో అటువంటిది మమకారములో పడిపోకుండాఉంటాడు. నాదికాదు అని ఎప్పుడూ తెలుసుకొని శోకించడు". 497

4) "దేహము ఈ విధముగా ఉండనీ లేక ఆవిధముగా ఉండనీ అంటే ఆవిధముగా అయ్యేదికాదు, సంఖారములు ఈ విధముగా ఉండనీ, లేకా ఆవిధముగా ఉండనీ, అంటే ఆవిధముగా అయ్యేదికాదు. మనసు ఈ విధముగా ఉండనీ లేక ఆవిధముగా ఉండనీ, అంటే ఆవిధముగా ఉండేదికాదు. ఇవి అన్నీ అనిత్యమైనవి, ఏది అంత్యమో అది దుఃఖమైనది. అటువంటిదానిని ఇదినేను, ఇదినాది మరియు ఇది నా ఆత్మ అని పరిగణన చేసే దిలేదు". 498

5) "అజ్ఞాని దేహనికి మరియూ వేదనకు మరియు గ్రహికెకు మరియు యోచనకు మరియు జ్ఞానమునకు నేను అనిభావిస్తాడు, మరియు నేను అనునటువంటిది ఈ గుంపుకు నాయకుడు అనిభావిస్తాడు". 499

# 100. నిబ్బాణ

1) "నిబ్బాణం పరమసుఖం, నిబ్బాణము పరమశ్రేష్ట సుఖము అయినది. (అయితే ఇది ఇంద్రియముల మరియు మనస్సుయొక్క సుఖముకాదు). 500

2) "పుట్టుకలేని, ఆదిలేని, రచించలేని, మరియు స్థితిలేని ఒకస్థితి ఉండడమువలననే మనము పుట్టుకనుంచి, ఆదినుంచి, రచననుంచి, మరియు స్థితులనుంచి పారుకావడము సాధ్యముఉన్నది". 501

3) "ఏక్కడ భూమి, నీరు, గాలి, వెలుతురు, లేవో ఆకాశనంచాయ విన్యానంచాయతన, అకించాయతన, నేవనన్యానసన్యాయతనలు లేవో, ఈ లోకములు పరలోకములులేవో ఏక్కడ సూర్యచంద్రాదులులేరో అటువంటి ఒక స్థితియే. అక్కడ పుట్టడములేదు, చ్యుతియులేదు, ఏదిదానికి ఆధారముగాలేదో. ఇదే దుఃఖము యొక్క అంత్యము." 502

4 "కాయము చూరయి, సన్యావు తుడిచివేసి, వేదనెయు చల్లగా, సంఖారవు ఉపశమనముపొంది, విన్యానవు తన ఇంటిలో ముట్టుతుంది". 503

5) "లోభము యొక్క నాశనము, ద్వేషముయొక్క నాశనము, మరియు మోహముయొక్క నాశనము మిత్రుడా ఇదే నిబ్బాణము (నిర్వాణము) అయినది". 504

బుద్ధుల భోధన విశిష్టపూర్ణము. అనుపమము. జ్ఞానసారము. శాంతిదాయకము అయినది. అది వ్యక్తినుండివ్యక్తికి భిన్నమై ఒకవాక్యమునుండి తీసుకొని గంటలవరకు భోధనలుఉన్నాయి. అయితే ప్రజ్ఞావంతునికి అజ్ఞానము మబ్బునుండి బోధిజ్ఞానము సువర్ణ వెలుగుకు రావడానికి ఒక వాక్యముచాలు. ఇక్కడ అటువంటి వాక్యముల సుభాషిత రత్నములు ఉన్నవి. ఇవి వ్యక్తి యొక్క దౌర్భల్యములను తీసిపారవేస్తాయి. చింత ఉండేవానికి శాంతికలిగిస్తుంది. బంధనములో ఉండేవానికి విడుదలకలిగించును. ఇక్కడ తప్పుచేసే వారికి వాటినుండి బయటపడటానికి దారి ఉన్నది. శీలవంతులవృద్ధికి విధానములు ఉన్నవి. సేవామనోభావము ఉన్నవారికి హృదయవికాసానికై మధువు కలదు. ప్రజ్ఞావంతులకు సంభోధిసూర్యుని ప్రకాశము ఉన్నది. సమాధి అభిలాషులకు సుఉన్నతి మార్గములు ఉన్నవి. సందేహములను దూరముచేయు, స్ఫూర్తినిపెంచే, మంచిమార్గములో దృఢసాధనచేయను ప్రేరకమైన, పరిశుద్ధతను కలిగించెడి, విముక్తిని కలిగించెడి, అమరత్వపు దారిచూపించి మరియు పరిపూర్ణులు కావడానికి కావలసిన సర్వామూల్యరత్నములను మీరు బుద్ధుల బోధనలలో బడయగలరు.